THE ANDHRA PATRIKA - MADRAS

4 పేజీలు వెల 1 అణా.

సిద్ధేశ్వరం, గండికోట ప్రాజెక్టులు: రాయలసీమ ఇర్రిగేషన్ మహాసభ తీర్మానం
—3 వ పేజీ

ఆంధ్రపత్రిక

ఆంధ్ర అకౌంటెంట్ జనరల్ కార్యాలయం ఆంధ్రలోనే. విశ్వనాథంగారి విజ్ఞప్తి
—3 వ పేజీ

Regd No M 1118 సంపుటం 40 సంచిక 89 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO సోమవారము 29-6-1953

'కర్నూలునిర్ణయాన్ని సమర్థించేఅధికారంకాంగ్రెస్‌వారికున్నది'

ఇడుపులపాటి వంతెనకు మంత్రి ప్రారంభోత్సవం

కృష్ణాజిల్లా ప్రయాణ సౌకర్యాలలో ముందంజ

[ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి]

ఉంగుటూరు, జూన్ 27 కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా 'దళపాడులు' గ్రామాల ప్రజలు గత మూడు దశాబ్దాలకుపైగా కలలుగంటున్న ఇడుపులపాటివంతెన నిర్మాణం పూర్తయింది నిన్న మద్రాసు ప్రభుత్వ స్థానిక స్వపరిపాలన శాఖామాత్యులు నాయకంటి శంకరరెడ్డిగారు ఈ వంతెనకు ప్రారంభోత్సవం చేశ

కృష్ణాజిల్లాబోర్డువారిచే నిర్మింపబడిన ఈ వంతెనకు రు 1,20,000 లు ఖర్చయినది జూన్-జనవరి మాసాల మధ్య ఇడుపులపాటి నీరువస్తే ఈ ప్రాంతంలోఉన్న 'దళపాడులు' గ్రామాలలో ఏమి జరిగినా బయటి ప్రపంచానికి తెలియదు ప్రమాదం సంభవించినా వైద్య సహాయం సంపూర్ణ దుర్లభమవుతూ నీటిలోమునిగి, రోడ్డు లేక బాదాపు 13 గ్రామాలలోని 20 వేల ప్రజలు గత మూడుదశాబ్దాలకు పైబడి బాధా యాతనలు పడుతుండెడివారు వర్షాకాలంలో వ్యాధిగ్రస్తులైన వారిని చికిత్సకొరకు దగర గ్రామంలోనున్న ఆస్పత్రికి తీసుకు వెళ్ళుటకూడ ఎంతో ప్రయాసతో గూడినపని

యిప్పుడు ఉయ్యూరు-తేలప్రోలు గ్రామాలను కలుపుతూ రు 12 లక్షల ఖర్చుతో 18 మైళ్ల రోడ్డును నిర్మించి, ఇడుపులపాటిమీద వంతెన నిర్మించి, ఈ రోడ్డును గ్రామాలకు కలుపుతు రోడ్లను నిర్మించిన పండు న గ్రామస్తులకు ప్రయాణ సౌకర్యాలు కలిగినవి ఇంతేగాక యీ వంతెనవలన గన్నవరం తాలూకా రెండు కొపలను న్న ఉయ్యూరు, తేలప్రోలు గ్రామాలకు ఎంతో దగ్గరవారి ఏర్పడింది యిటు బందరు - హైదరాబాదు ట్రంకు రోడును, అటు కలకత్తా - మదరాసు ట్రంకురోడులను కలుపుతూ దగ్గరదారి ఏర్పరచింది ఈ 18 మైళ్ల తేలప్రోలు ఉయ్యూరురోడు ఇడుపులపాటి వంతెన నిర్మాణంతో కృష్ణాజిల్లా ప్రయాణ సౌకర్యాలు ఒక మరుగు ముందుకు వేసినవని చెప్పాలి ఈ రోడ్డు, వంతెనల నిర్మాణానికి తీవ్ర కృషి చేసిన కృష్ణా జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నంగారు, డివిజనలు యింజనీరు ఎ అర్ సత్యనారాయణరావుగారు అసిస్టెంటు యింజనీరు శ్రీ పి అది రామయ్యగారు తదితరులు అభినందనీయులు

ఇడుపులపాటి వంతెన చుట్టుపట్ల నున్న గ్రామస్థుల తరపున శ్రీ ఎ సత్యనారాయణగారు మంత్రి శంకరరెడ్డిగారికి, జిల్లాబోర్డు అధ్యక్షులు కాకాని వెంకటరత్నంగారికి హృదయపూర్వక కృతజ్ఞతలు సమర్పించారు

గన్నవరం తాలూకా కాంగ్రెసు తరపున మంత్రి శంకరరెడ్డిగారికి శ్రీ కుదరవల్లి విశ్వేశ్వరరావుగారు సన్మాన పత్రం సమర్పిస్తూ జిల్లాబోర్డులకు స్వేచ్ఛలు సమర్పిస్తూ జిల్లాబోర్డులకు ప్రజాహిత కార్యక్రమాలు నెరవేరడం ఆటుంచి, బోర్డులు నిస్పృహకు, నిష్క్రియకు అలవాలం కాగలవేమో అన్న సందేహాన్ని వెలిబుచ్చారు. ప్రజాసేవ పట్ల గల వారికి స్వేచ్ఛలు అధికారులుగా నియమించి బోర్డు పరిపాలనకు ప్రజాప్రతినిధులు లేని లోటు సరిదిద్దుకోవలసిన ప్రభుత్వం విజ్ఞప్తి చేశారు ఇడుపులపాటి ప్రారంభోత్సవమునకు అరుదెంచిన మంత్రి, కృతజ్ఞత తెల్పుతూ, ఇడుపులపాటి పరవళ్లతో ప్రజల రైతుల మేలుకూడా గురి యవుతున్న యిక్కట్ల నివారణకు మద్రాసు ప్రభుత్వం చే ఆమోదింపబడి, ధనం మంజూరు చేయబడిన ఇడుపులపాటి ప్రాజెక్టును త్వరలో ప్రారంభించునట్లు చేయనలసిందని విజ్ఞప్తి చేశారు

ఈ ఇడుపులపాటి వంతెన ప్రారంభోత్సవసభకు అధ్యక్షులు వహించిన శ్రీ కాకాని వెంకటరత్నంగారు మాట్లాడుతూ చాలకాలంగా యీ ప్రాంత ప్రజలు పడుతున్న యిక్కట్లు తొలగిపోగలవని అన్నారు ఉయ్యూరు, తేలప్రోలు గ్రామాలను కలుపుతూ బస్సు మార్గమును మంజూరు చేయిస్తే ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు కలుగగలవని, ఈ విషయంలో మంత్రి సహాయం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు వంతెనల నిర్మాణంలోగల బాధక బాధకాలను వివరిస్తూ యిందులో లాభాలు తక్కువగా నుండుటవలన ఏ కంట్రాక్టరు సిద్ధపడనని, ప్రజాసేవా దృష్టిగూడ కొంత కావాలని ఏమైనా పెద్ద వరదలకు సైతం పడిపోకుండా గట్టిగా వంతెనను నిర్మించబడింది, ఒక్క వంతెనలు గన్నవరం తాలూకా రెండు కంట్రాక్టరును, యింజనీరింగుశాఖోద్యోగులను వెంకటరత్నంగారు అభినందించారు

వంతెనకు ప్రారంభోత్సవం చేస్తూ రాసున్న విదాను సంవత్సరాలలోను, 500 జనాభాగల ప్రతి గ్రామానికి జిల్లా బోర్డుల ద్వారా రోడ్డు సౌకర్యాలు కల్పించుటకు ప్రభుత్వం నిశ్చయించిందని, హైవేమను అభివృద్ధి పరచుటకు సరాసరి ప్రభుత్వమే లాసు పంటుందని మంత్రి శంకర రెడ్డిగారు అన్నారు అయితే ధనాభావం వలన ఈ కార్యక్రమం అనుకున్నంత త్వరగా అమలు జరుగుట లేదని వారు చెప్పారు రాయలసీమలో కరువు సహాయం కొరకు, తదితర కార్యక్రమాలపై అనుకోనంత హెచ్చుగా ధనం వెచ్చించవలసి వచ్చిందని, మున్ముందు కరువు కాటకాలు లేకుండా ఉంటే కోట్ల సొమ్ము రోడ్డు సౌకర్యాల అభివృద్ధికి వినియోగించుటకు వీలు పుతుందని మంత్రిగారు చెప్పారు పంటలు పండుతున్నా రోడ్డు సౌకర్యాలు సరిగా లేక, కాల్వలకు వంతెనలులేక డెల్టా ప్రజలు గూడ బాధపడు తున్నారని, ఈ అభి

(3వ పేజీ చూడుడు)

ముదునూరు సభలో ఆంధ్రకాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ కళేశ్వర్రావుప్రకటన

పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా విజయవాడే యోగ్యమైనదని ఉద్ఘాటన

[ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి]

ముదునూరు, జూన్ 27 "ఆంధ్ర దేశానికి ఒకమూలనున్నా, రేపు యేర్పడగలదని ఆశిస్తున్న విశాలాంధ్రకు హైదరాబాదు కన్న అన్ని సౌకర్యాలు గలిగి కర్నూలు ఎట్టణమే మధ్యగా, కేంద్రంగా నుంటుంది" అని స్థానిక స్వపరిపాలనశాఖామాత్యులు నాయకంటి శంకరరెడ్డిగారు నిన్న సాయంకాలం యిక్కడ జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ చెప్పారు

"ఆంధ్రరాష్ట్ర తాత్కాలిక రాజధానిగా కర్నూలు నిర్ణయాన్ని అందరూ ఒప్పుకున్నారనటం పొరపాటు, ఈ విషయంలో సర్కారు జిల్లాల ప్రజలలో తీవ్ర అసంతృప్తి ఉన్న విషయం విస్మరింపరాదు. ఏమైనా మన నాయకులు మెజారిటీతో చేసిన ఈ నిర్ణయాన్ని సర్కారు వారుగనాడ బలపరుస్తారు, కాని ఆంధ్రరాష్ట్ర అవతరణకు అడ్డుపడరు శంకరరెడ్డిగారు చెప్పినట్లు కర్నూలు విశాలాంధ్రకు కేంద్రంగా యున్నా, మనరాజధాని హైదరాబాదు నగరమేకాని కర్నూలు గాబోదు" అని ఆంధ్ర ప్రదేశ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు అదేవభకు అధ్యక్షత వహిస్తూ వ్యక్తం చేశారు

"ఈ రాజధాని నిర్ణయంలో ఆంధ్రప్రదేశ కాంగ్రెసు సంఘాన్ని సంప్రతించలేదని, ఇదిజాతీయసభా కాంగ్రెసు పార్టీవారి నిర్ణయమే కనుక అది తీమను బద్ధులనుగా చేయలేదని, నిర్ణయంలో వారు పొరపడ్డారని తమ అభిప్రాయాలు స్వేచ్ఛగా ప్రకటించుటకు తమకు హక్కుగలదని పరిపాలనా దృష్ట్యా విజయవాడయే ఆంధ్రరాజధానిగా తగినదని యిప్పటికీ తమ దృఢ అభిప్రాయమనిగూడ శ్రీ కాళేశ్వరరావుగారు స్పష్టం చేశారు"

జూలై 1 వ తేదీలో పదవీ విరమణ చేస్తున్న కృష్ణాజిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నంగారు, తదితర ఉభయుల గౌరవార్థం పేడ్రోలు యిచ్చుటకు ఉద్దేశించి యేర్పాటు చేయబడింది

చిరంజీవులు కాసుకుర్తి కృష్ణమూర్తి, పువ్వుల అరుణాచలం, చిగురుపాటి నిర్మలాకుమారిల ప్రార్థనతో సభ ప్రారంభమయింది

జిల్లాబోర్డు అధ్యక్షులు గా శ్రీ కాకాని వెంకటరత్నంగారు చేసిన సేవను కొనియాడుతూ ముదునూరు పంచాయతీబోర్డు తరపున శ్రీ తుమ్మల రామలింగయ్య, గన్నవరం తాలూకా కాంగ్రెసు తరపున శ్రీ కుదరవల్లి విశ్వేశ్వరరావు, పండిగామతాలూకా కాంగ్రెసు తరపున శ్రీ రేబాల బుచ్చిరామప్పగారు, ముదునూరు గ్రామ కాంగ్రెసుసంఘం తరపున శ్రీ కలపాల సూర్యప్రకాశంగారలు సన్మానపత్రాలను సమర్పించారు ముదునూరు హైస్కూలు ఉపాధ్యాయ బృందం వారు మంత్రి గారికి వెంకటరత్నంగారికి సన్మానపత్రములు సమర్పించారు

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ప్రసంగిస్తూ "కమ్యూనిస్టులకు ప్రక్కలోబల్లెం అనిపించుకున్న కాకాని వెంకటరత్నంగారు, రంగాగారు చెప్పినట్లు "ఉక్కుమనిషి" అని అన్నారు జిల్లా అభివృద్ధికి కృషి చేసిన జిల్లాబోర్డు అధ్యక్షు, సభ్యులను అభి

(3 వ పేజీ చూడుడు)

కొత్త ఋణంలో ఆంధ్రకు వాటా

మంత్రి శంకరరెడ్డిగారి ప్రకటన

విజయవాడ, జూన్ 27 ప్రస్తుతం మద్రాసు ప్రభుత్వం తీసుకొనవలుచున్న ప్రజా ఋణం ఆంధ్ర దేశానికి, మిగతా మద్రాసు రాష్ట్రానికి విడివిడిగా నుండగలదని స్థానిక పరిపాలన శాఖామాత్యులు శ్రీ నాయకంటి శంకరరెడ్డిగారు నిన్న ఉదయం ఉంగుటూరు దగ్గర ఇడుపులపాటి వంతెన ప్రారంభోత్సవ సభలో చెప్పారు (స్వ వి)

చర్చిల్ అస్వస్థతవల్ల బెర్ముడా సభ వాయిదా

నెలపాటు విశ్రాంతి అవసరమని వైద్యులప్రకటన

లండన్, జూన్ 27 బ్రిటిషుప్రధాని విన్‌స్టన్ చర్చిల్‌కు జబ్బుగా నుండడం వలన బెర్ముడా సమావేశం వాయిదా పడింది

చర్చిల్ కనీసం ఒక మాసమైనా పూర్తి విశ్రాంతి తీసుకోవలసి ఆయన డాక్టర్లు సలహా ఇచ్చారనీ అందువల్ల బెర్ముడా సమావేశం వాయిదా వేయబడిందనీ ఇవ్వాళ ప్రకటించారు

డాక్టర్ల సలహామీదట చర్చిల్ అమెరికా అధ్యక్షునితోనూ, ఫ్రెంచి ప్రధానితో నూ సంప్రతించి బెర్ముడా సమావేశాన్ని మరో తేదీకి వాయిదా వేశారని ఆయన అధికార నివాసంనుంచి వెలువడిన ప్రకటన తెలిపింది

చర్చిల్ చాలాకాలంనుంచీ ఎడతెగని కార్యభారంతో తెరపిలేకుండా వున్నారనీ, అందుచేత ఆయనకూర్తి విశ్రాంతి అవసరమనీ, కనుక బెర్ముడా ప్రయాణం మానవలసిందనీ, పని తగ్గించుకోవలసిందనీ తాము ఆయనకు సలహా ఇచ్చారనీ డాక్టర్లు ప్రకటించారు

చర్చిల్ విశ్రాంతి తీసుకొనే ఈ నెలరోజులూ ప్రభుత్వ విధానానికి సంబంధించిన ప్రకటనలను కోశాధికారి మంత్రి బటరూ, లార్డు ప్రివీసీలూ, స్పీకరూ చేస్తూవుంటారు మంత్రిమండలి సమావేశాలకు బట్లర్ అధ్యక్షత వహిస్తూ వుంటారు

వాయిదా తాత్కాలికమేనని ఐసెన్ హోవర్

వాషింగ్టన్, జూన్ 27 చర్చిల్ ఆరోగ్యం సంగతి తెలియడంతో సే అధ్యక్షుడు ఐసెన్ హోవర్ ఆయన కొక సందేశం పంపుతూ, బెర్ముడా సమావేశం వాయిదా తాత్కాలికమే కనుకొంటున్నాను

బెర్ముడా సమావేశం మొదట మే 21 వ జరపాలనుకొన్నారు ఫ్రాన్సులో ప్రభుత్వం యేర్పడక పోవడంవల్ల అది 3 వారాలు వాయిదాలుపడి జూలై కి నిశ్చయించబడింది ఇప్పుడు చర్చిల్ ఆరోగ్యం వల్ల మళ్ళీ వాయిదా పడింది

కొరియాలోని భారత అంబ్యులెన్సు దళం

2½ సంవత్సరాల సేవానంతరం మాతృదేశానికి ప్రయాణం

కొరియాలోని తన భారత ఫీల్డు అంబ్యులెన్సు దళము (చికిత్సా దళం) యుద్ధ ప్రాంతంలో 2½ సంవత్సరాల సేవానంతరం నేడు స్వదేశానికి తిరిగి వెళ్లుతున్నారని కొరియా యందలి కామన్‌వెల్త్ పటాలపు ప్రధాన విలేఖరి తెలుపుతున్నాడు కొరియాలో సేవచేయడానికి అందరికంటె ముందు వచ్చినవారు భారతీయ సైనికులే 1950 సంవత్సరంలో వీరు కొరియా వచ్చి జబ్బుగా వున్న గాయపడిన వారు, పౌరులకు జబ్బులకు ప్రత్యేకమైన సేవ చేశారు

నేడు ఈ దళం జపానుకు బయలుదేరి వెళ్లి, జూలై 2వ అక్కడి నుంచి కలకత్తాకు వెళ్లుతారు

ఇటలీకి సంకీర్ణ మంత్రివర్గం

రోమ్, జూన్ 27 ఇటలీ ప్రధాని డీగాస్పెరీ రెండోసారి రాజీనామా రిపబ్లిక్ అధ్యక్షుడయిన లుగీ ఎనౌడీ సమర్పించి కొత్త కొయలిషను మంత్రివర్గాన్ని స్థాపించడానికి వెంటనే పూనుకొంటాడని రాజకీయ వర్గాలు అంటున్నాయి.

వచ్చే రెండుమాసాల బడ్జెటును వేటిరాత్రి సెనేటు ఆమోదించడం వల్ల ఈ క్రిస్టియన్ డెమొక్రటిక్ పార్టీకి రాజీనామాకు మార్గం దక్కకేయబడింది

జనరల్ ఎలెక్షన్లలో పడి ఎడమ పక్షాలవారికి గూడా ఎక్కువస్థానాలు లభించడంవల్ల ఈయన మితవాది కొయలిషన్ యేర్పరుస్తాడని అనుకుంటున్నారు.

"కాశ్మీర్ భవితవ్యాన్ని నిర్ణయించేది ప్రజలే"

నెహ్రూ, తామూ మొదటినుంచీ అదే చెబుతున్నామని అబ్దుల్లా ఉద్ఘాటన

శ్రీనగర్, జూన్ 27 కాశ్మీర్ భవితవ్యం నిర్ణయమయే తరుణం దగ్గరపడుతోంది ఈ సమయంలో కొందరు స్వార్థపరులు తమ స్వప్రయోజనాలను బాధింపకుండా మాస్తున్నారు. కాశ్మీర్ భవితవ్యాన్ని ఆ ప్రజలే నిర్ణయించుకోవాలి ఇతరులు చేసిన నిర్ణయాన్ని వారి అమోదంలేకుండా వారిపై రుద్దడానికి వీలుపడదు ప్రజలు ఈ క్లిష్టకాలంలో విచ్ఛిన్నశక్తుల దుష్ప్రచారాలను సమర్థించక ఐకమత్యంతో వుండాలి అని కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా ఇవ్వాళ జాతీయ మహాసభ కార్యకర్తల సమావేశంలో ఉపన్యసించారు

భారతప్రధాని నెహ్రూ కైరోలో కాశ్మీర్ భవితవ్యాన్ని ఆ ప్రజలే నిర్ణయించాలంటున్నారనీ అదే ఆయనా తొమ్మిదేడా మొదటినుంచీ అంటున్నదనీ అన్నారు

శ్యామప్రసాద్ ముఖర్జీ మృతి విషయమయి కాశ్మీర్ ప్రభుత్వం పై వచ్చిన ఆరోపణలను ప్రస్తావించి, ఆయన ప్రాణాలను కాపాడడానికి సర్వప్రయత్నం జరుగుతుండగా విధి అన్యాయ తలిచి,ఆయన చనిపోయారనీ, ఇది చాలా దురదృష్టమనీ అన్నారు ఈ సంఘటనవలన్ని మతిత్వేషపులు అవకాశంగా తీసుకొని కాశ్మీర్ పూర్తిగా భారత దేశంలో చేరిపోవాలని వివాదాలూ, చెదరింపులు ప్రారంభించారనీ, జన్మాన్తరీ తీవ్రమతితత్వవాద శక్తి తిట్టుకో గలిగిన తాము ఈ హిందూ మతితత్వాన్ని కూడా ఎదుర్కోగలరనీ, ఈ చెదరింపులకు తాము లొంగ పరనీ కూడా అన్నారు

'తగిన శ్రద్ధ చూపలేదు'

కలకత్తా జూన్ 27 శ్యామప్రసాద్ ముఖర్జీకు సంతాపపట్ల తగిన శ్రద్ధ చూపబడలేదని ఆయనకుటుంబీకులు తెలిపారు,ఆయనతో బాటుగా డిటెన్షన్‌లో వున్న గురుదత్ ఇవ్వాళ వేరేవేరే ప్రకటనలు చేశారు ముఖర్జీ పరిస్థితి ప్రమాదించినప్పుడు కూడా ఆయనను డిటెయిన్ చేసివుంచి సరైన వైద్య సహాయం లభించలేదనీ, సబ్ జైలులో వున్నంతకాలం ఉపచార ఏర్పాట్లుగా రసాయనాల పరీక్షలు జరగలేదనీ గురుదత్ అన్నాడు జైలు అధికారులుతోటి డిటెన్యూలనుకూడా ఆయనవద్ద వుండనివ్వలేదనీ, బంధువులకుకూడా జబ్బుసంగతి తెలపలేదనీకూడా ఆయన తెలిపాడు

ముఖర్జీని ఆస్పత్రికి చేర్చడానికి 7 గంటలు ఆలస్యం అయిందనీ, ఆస్పత్రిలో చేర్చకముందు రోగ పరీక్ష గమనించబడక తగిన వైద్య సహాయం సమకూర్చబడలేదనీ త్రివేది తెలిపారు

విచారణా పక్షపాతం

అకస్మాత్తుగా విచిత్రంగా కటకటాలపాలయిన ముఖర్జీ విషాదమృతి గురించి దర్యాప్తు చేయడానికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన ఒకదర్యాప్తు సంఘాని నియమించాలని ఇవ్వాళ ఇక్కడ జరిగిన ఒక బహిరంగసభలో తీర్మానించారు

ముగురు హైకోర్టు జడ్జీలతో కూడిన నిష్పాక్షిక విచారణసంఘాన్ని నియమించి ముఖర్జీ మృతికి దారితీసిన పరిస్థితులను విచారించాలని అలహాబాదు మునిసిపల్ బోర్డువారు తీర్మానించారు

సింగ్మన్ రీతో ఐజెన్ హోవర్ ప్రతినిధి సమావేశం

సియోల్, జూన్ 28 ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ పంపిన ప్రత్యేకదూత వాలర్ రాబర్ట్‌సన్ నేటి ఉదయం దక్షిణకొరియా అధ్యక్షుడు రీసిన్ మన్‌తో సమావేశమయినప్పుడు ఈయూడుపసమా వేశం 35నిమిషాలు మాత్రమే సాగింది

అమెరికా దక్షిణకొరియాతో చేసుకోబోతున్న పరస్పర సహాయ ఒప్పందము ఒక టైమ్‌బాంబు వంటిదని న్యూఢిల్లీ వార్తాసంస్థ నిన్న రాత్రి ఆరోపించింది యుద్ధానంతరం కొరియా సమస్యను పరిష్కరించడానికి జరిగే శాంతిప్రయత్నాలను ఈఒప్పందం టైమ్‌బాంబువలె భగ్నపరుస్తుందని ఆ వార్తాసంస్థ ఆరోపించింది

దివాన్ చమన్ లాల్ కోసం నైరోబీలో భారతవిమానం సోదా

కెన్యాటా కేసులో ప్రిట్‌కు సహాయంగా వాదించడానికి వస్తున్నారనే వార్త ఫలితం

నైరోబి, జూన్ 27: ఎరిండియా అంతర్జాతీయ విమానం నేడుఇక్కడికి వచ్చినప్పుడు నైరోబీలోని ఈస్ట్ ఆఫ్రికా విమానాశ్రయంవద్ద బహుళసంఖ్యాకులగు పోయింగ్ పోలీసు ఆఫీసరులు, కేజెస్‌లోవున్న పోలీసు ఆఫీసరులు, లాకీలబిందుగా ఆఫ్రికన్ పోలీసులు కాపలాకాస్తూ వున్నారు ఇమిగ్రేషన్ అధికారులు విమాన ప్రయాణీకుల జాబితాను నిశితంగా పరిశీలించారు 30 నిమిషాలపాటు విమానం యిక్కడ ఆగిపోయింది

ఆఫ్రికన్ జాతీయ నాయకుడయిన జోమో కెన్యాట పక్షమున వాదించిన దివాన్ చమన్‌లాల్ కెన్యాటా దాఖలు చేసిన అపీలులో డి ఎన్ ప్రిట్‌కు సహాయం చేయడానికి వస్తున్నాడనే వదంతులను పురస్కరించుకొని అధికారులు యీ ముందు జాగ్రత్తదర్యాప్తు తీసుకున్నారని తెలుస్తున్నది శ్రీ దివాన్ చమన్‌లాలు విమానంలో రాలేదు

ప్రిట్‌కు సహాయం చేయడానికి శ్రీ దివాన్ చమన్‌లాల్‌ను ఆహ్వానించినట్లు భారతీయుల యాజమాన్యమున నడుస్తున్న పత్రిక 'కలోనియల్ టైమ్స్' ప్రకటించింది కెన్యా పరిస్థితుల విషయమై యిటీవల ఉపన్యాసాలు చేసివుండడంవల్ల దివాన్ చమన్‌లాల్‌ను కెన్యాలోనికి ప్రవేశించనివ్వరని యీ పత్రిక విశ్వసనీయమయిన వర్గాలు చెప్పినమాటలను ఉల్లేఖిస్తూ వ్రాసింది

పౌరశాలల్లో కొత్త విధానం

కొయంబత్తూరు, జూన్ 27

చెన్నరాష్ట్రంలోని 88 వేల ప్రాథమిక పాఠశాలల్లో సుమారు 85 వేలలో ఒక మూసంరోజులలో మాతృ ప్రాథమిక విద్యావిధానం ప్రవేశ పెట్టబడుతుందని విద్యామంత్రి డాక్టర్ మల్లయరపు వెంకటకృష్ణారావుగారు ఇవ్వాళ ఇక్కడ అన్నారు.

భారత మంత్రి మండలి సమావేశం

లండన్, కైరోలలో సంప్రతింపుల గురించి నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 27 ప్రధాని మాతృమూర్తి జవహర్‌లాల్ నెహ్రూ ఇక్కడికి చేరి మూడుగంటలైనా కాకముందే ఈ పార్యంతం మంత్రిమండలి సమావేశం ఏర్పాటుచేశారు లండన్లోనూ, కైరోలోనూ తాము పాగించిన సంప్రతింపుల గురించి వారు తమతోటి మంత్రులకు తెలియ చేసినట్లు తెలిసింది

కొద్దిరోజులపాటు నెహ్రూ చాలా పని రద్దీలోవుంటారు ఇటు ప్రభుత్వ వ్యవహారాలూ అటు కాంగ్రెసు వ్యవహారాలూ ఎన్నో ఆయన పరిశీలించవలసి వున్నాయి.

పత్రికలవారితో గోష్ఠి

సందర్భపు సంగతులు

నెహ్రూ పాలం విమానాశ్రయంలో దిగడంతోటే పత్రికలవారితో గోష్ఠి జరుపుతూ కొరియా విషయమై వెల్లడించిన అభిప్రాయాలు ఈ పత్రిక ప్రకటించే వుంది అసలు ఆయన పత్రికలవారుంటే చోటికి రావడంతోటే ఒక విలేఖరి 'మాకేమి పొట్లాలు తీసుకొచ్చారు?' అనిఅడిగాడు దానికి నెహ్రూ చిరునవ్వు నవ్వుతూ 'నన్నే నేను తిరిగి తీసుకు వచ్చాను' అన్నారు కాశ్మీర్ సమస్య విషయంలో బొంబాయిలో వెలడించిన అభిప్రాయాలే మళ్ళీ వెల్లడించారు

సమితి సమావేశం సందర్భంలో మూడవను ఒకరు ఆమోదించడం, నిరాకరించడం అనే ప్రశ్నలేదనీ, ఎప్పుడు సమావేశం కావాలో నిర్ణయించడమే ప్రస్తుత ప్రశ్న అనీ, ఎప్పుడు జరిగినా అది ఒక్క కొరియా సమస్య గురించి మాత్రమే చర్చిస్తుందనీ అన్నారు.

ఢిల్లీకి పెన్సింగ్ ప్రభృతుల రాక

న్యూఢిల్లీ, జూన్ 28 నేటి మధ్యాహ్నం రెండు గంటలకు ఎయిర్ విశేష పెన్సింగ్ ఎడ్మండ్ హాలీ, కర్నల్ హంట్‌లతో కలిసి ఇక్కడ పాలెంపట్ జంగ్ విమానాశ్రయంలో దిగాడు అతడిని చూసి వ్యాగత మిత్రులనే వచ్చిన జన సమూహం ఆశ్చర్యాన్తంతో కట్టలు తెంచుకుని అతడి మీద పడ్డారు.

తుంగభద్ర నీటి సప్లయి

ప్రారంభోత్సవానికి మునిరాబాద్ పెద్దలను, వృద్ధులను ఆహ్వానించడానికి నిర్ణయం

హైదరాబాదు, జూన్ 27 రేపు జూలై 1 వ తేదీనాటికి పెటుకొన్న తుంగభద్ర కాలువ ఆవిష్కరణోత్సవ సందర్భంలో లాంఛనంగా మామూలు పూజా పురస్కారాదులు జరిపిన మీమ్మట తుంగభద్ర డామునుంచి హైదరాబాదువైపు కాలువకు నీళ్లు వదలి పెట్టే తంతు సాగించడానికి మునీరాబాదు ప్రాంతపు పెద్దలను, వృద్ధులను ఆహ్వానించడానికి నిశ్చయించారు ఈ వర్గ స్థానికప్రజలలో నుంచి ఉత్సాహవంతులు కల్పించగలదని భావింపబడుతున్నది అసలు ప్రారంభోత్సవం యథావిధి అతి వైభవంతో తత్వత జరుగుతుంది కపటి లాంఛన ప్రారంభోత్సవానికి పబ్లిక్ వర్క్సుమంత్రి నవాబ్ మెహిదీ నవాజ్ జంగుగారూ, ప్రాజెక్టు చీఫ్ ఇంజనీయరు పి పాపయ్యగారూ హాజరవుతారు (స్వ వి)

అబలసుధ స్త్రీల సమస్తవ్యాధులకు వజ్రాయుధం

స్త్రీల కనుమవ్యాధులకు చాల ప్రశస్తమైనది. అకాల బహిష్టు ఋతురక్తము కాగుగా జారీకాకపోవుట, లేక మిక్కుటముగా స్రవించుట, ఋతుశూల, దొంతి శూల, ఓడలు నొప్పులు, పడుము నొప్పులు, తలనొప్పులు, గుండెదడ, కాళ్లులాగుట, వెన్నుపూసలో నొప్పి, మన స్తిమితము లేకుండుట, నిద్రపట్టకుండుట, జ్వరము వచ్చినట్లుండుట, వైత్యవికారములు, శరీరము కృశించుట, అరుచి, బలహీనత, మలబద్ధకము, హిస్టీరియా మొదలగు సమస్తవ్యాధులకు ప్రశస్తమైనది వంధ్యా స్త్రీలు తప్పక వంతావలుకుదురు. సీసా 1-8 రు. 8/- లోపల 1-0-0

ఇండియన్ మెడిసన్ హౌస్ (34), లక్ష్మీటాకీస్ రోడ్డు. విజయవాడ—2

మద్రాస్-రేణిగుంట రైళ్లకు సాయుధ పోలీస్ కాపలా

తమిళుల ఆందోళన ఫలితం

మద్రాసు, జూన్ 28 మద్రాసు-రేణిగుంటలమధ్య నడిచేరైళ్లకు నేటి నుంచి సాయుధ రిజర్వు పోలీసు కాపలా ఏర్పాటుచేయటానికి రైల్వే పోలీసువారు నిశ్చయించారు తిరుత్తణి ప్రాంతంలో తమిళుల ఆందోళన దీనికి కారణమని తెలుస్తున్నది

తండియార్పేటదగ్గర మళ్లీ దౌర్జన్యం

మద్రాసు, జూన్ 28 ఇటీవల సూర్యురైలు దోపిడీ ప్రయత్నంలో పోలీసుకాల్పులు జరిగిన తండియార్పేటస్టేషన్ దగ్గర, నిన్న మధ్యాహ్నం హార్బరి లోకల్ రైలులో వెడుతున్న పందగోపాల్ (25 సం॥) అనే వెంగల్పట్టు రిజర్వుపోలీసును ఎవరో గాండరు కిందికిలాగి, ముఖంమీదనూ, వీపుమీదనూ కత్తులతో పొడిచారు అతడు జనరలు ఆస్పత్రికి తీసుకుపోబడ్డాడు దర్యాప్తు జరుగుతున్నది

లింగిచెట్టివీధిలో దురంతం

జార్జిటౌను లింగిచెట్టివీధిలో నివసిస్తున్న సుబ్రమణ్యంశెట్టి (50 సం॥) నిన్నరాత్రి ఆవీధిలో మల్లికేశ్వరుడి వద్ద పడుకుండెగా, ఎవరో ఇద్దరు ఆటకాయించి కత్తులతో పొడిచి పారిపోయినారు అతడు తరువాత జనరల్ ఆస్పత్రిలో మరణించాడు.

తెలంగాణాలోని చెరువులు అన్నిటికీ పుష్కలంగా నీరు

—మాగాణి సేద్యం ప్రారంభం

హైదరాబాదు జూన్ 27 తెలంగాణాలో ఇటీవల వానలవల్ల చెరువు అన్నిటికీ మిస్తుగా నీళ్లు వచ్చినట్లు రాజధానికి వచ్చిన వార్తలు తెలుపుతున్నాయి పరిసంబంధి ముఖ్యమైన అ జిల్లాలలో రైతులప్పుడే విత్తనాలు చల్లడం ఆరంభించారట కూడాను

మరాఠీ మాట్లాడే జిల్లాలలో కూడ ఇటీవల వానలవల్ల వర్షాలు కురిసినట్లున్నా అక్కడ కూడ ప్రత్తి, కంది, జొన్న, మానెగింజల పంటలకు విత్తనాలు చల్లడం ఆరంభించినట్లున్నా తెలుస్తున్నది.

తుంగభద్ర రిజర్వాయరులో 50 అడుగుల నీళ్లున్నాయి ఇందులోనుంచి వస్తుతానికి హైదరాబాదువైపు కాలువకు 600 క్యూసెక్కుల నీళ్ల వదలడానికి మాత్రమే అనుమతిస్తారు 600 ఎకరాల సాగుకు ఆ నీళ్లు చాలు.

ఇడుపులపాటి వంతెనకు మంత్రి ప్రారంభోత్సవం

కృష్ణాజిల్లా ప్రయాణ సౌకర్యాలలో ముందంజ

[ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి]

ఉంగుటూరు, జూన్ 27 కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా 'దళపాడులు' గ్రామాల ప్రజలు గత మూడు దశాబ్దాలకుపైగా కలలుగంటున్న ఇడుపులపాటివంతెన నిర్మాణం పూర్తయింది నిన్న మద్రాసు ప్రభుత్వ స్థానిక స్వపరిపాలన శాఖామాత్యులు నాయకంటి శంకరరెడ్డిగారు ఈ వంతెనకు ప్రారంభోత్సవం చేశ

కృష్ణాజిల్లాబోర్డువారిచే నిర్మింపబడిన ఈ వంతెనకు రు 1,20,000 లు ఖర్చయినది జూన్-జనవరి మాసాల మధ్య ఇడుపులపాటి నీరువస్తే ఈ ప్రాంతంలోఉన్న 'దళపాడులు' గ్రామాలలో ఏమి జరిగినా బయటి ప్రపంచానికి తెలియదు ప్రమాదం సంభవించినా వైద్య సహాయం సంపూర్ణ దుర్లభమవుతూ నీటిలోమునిగి, రో

లట్వియాలో అరాజక పరిస్థితి

మాస్కో రేడియో ప్రకటన

లండన్, జూన్ 27: లట్వియా సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్‌లో కుప్పరిపాలన ప్రబలివున్నదని మాస్కో రేడియో ప్రకటించింది

ఇటీవల జరిగిన సభలో లట్వియా కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గంవారు తమ దుష్పరిపాలనను, సోవియట్ చట్టాల అతిక్రమణను విమర్శించారు.

ఈరిపబ్లిక్ పాలుబాయక్ శ్రేణుల నిర్వహణలోగూడా అవకతవకలు కనిపించాయని రేడియో తెలిపింది.

కార్యవర్గంవారు తగిన ప్రతిక్రియలను గూర్చి చర్చించారు. ప్రజలకు రాజకీయ ప్రబోధం కలిగించడానికి తీవ్రకృషి అవసరమని, విద్యా విధానంలో లోపాలు తొలగించాలని, పార్టీసభ్యులను యెక్కువగా చేర్చడం అవసరమని పార్టీ కార్యవర్గంవారు అభిప్రాయపడ్డారు.

శ్రీ వేంకటేశ్వర యాత్రా స్పెషల్, తిరుపతి.

14-8-53 తిరుపతి నుండి హిమాచల వర్యంతరా కాశీయాత్ర, పండరీపురం, బొంబాయి, నాసిక్ షిర్డీ, ద్వారక, ఆగ్రా, ఢిల్లీ, అయోధ్య ప్రయాగ, కాశీ, గయ గోకామతి, కలకత్తా, పూరీ జగన్నాథం, సింహాచలం హైద్రాబాదు, మద్రాసు మొదలగు 55 క్షేత్రములు 55 రోజులు

శ్రీ కళకవివారస్పతి జగన్నాథ భాగవతుల వారి హరికథా కాలక్షేపములతో యాత్రలు జరుగును 3 వ క్లాసు టికెట్టు కాపీ భోజనముతో సహా రు. రు. 325/-

వివరములకు:

ఏ ఎస్ రెడ్డి, 88 కోలాపీఠి, తిరుపతి

ఏలెక్షన్ కమిషనరువారి కోర్టు

(డిస్ట్రిక్టు మునిసిఫ్, ఏలూరు)

O P 7/53.

పిటిషనర్లు: 1 తిరిపురపు కంటారి వెంకటజగన్నాథాచార్యులు 2 శేషాపతి వెంకటపద్మనాభశాస్త్రి రెస్పాండెంట్లు: 1 మెట్టపల్లి లక్ష్మయ్య 2 పంగోజు వెంకటసీతారామయ్య

ద్వారకా తిరుమల పంచాయితీ బోర్డుకు 1-వ రెస్పాండెంటును ప్రసిడెంటుగాను 2 వ రెస్పాండెంటును మెంబరుగాను జరుపబడిన యెలక్షన్ void అని డిక్లేరు చేసి fresh యెలక్షన్ ఆర్డరు చేయవలసినదిగా కోరుచూ, పిటిషనర్లు పిటిషన్ దాఖలు చేయగా సదరు విషయము ఆక్షేపణలు తెల్పుకొనుటకు పబ్లిక్ నోటీసు నిమిత్తము 2-7-53 తేది వాయిదా వేసినారు.

డి ఆర్. సుబ్రహ్మణ్యం,
పిటిషనర్లు తరఫు అడ్వకేటు

ఆంధ్ర టుబాకో ప్రొడక్ట్సు లిమిటెడ్

(కాంటరీ లిక్విడేషనులో నున్నది)

కాంటాక్టర్లకు నోటీసు

1958 జూన్ 22 తేదీన 8 కంటెనీ రిజిస్టర్డు ఆఫీసు కందు జరుపబడిన కంపెనీ కాంటాక్టర్ల అసాధారణ సమావేశమున, ఇండియన్ కంపెనీల అక్టు, సెక్షన్ 208 (2) ప్రకారం కంపెనీని కాంటంటరీగా వైండ్ అప్ చేయుటకు ప్రత్యేక తీర్మానము ద్వారా తీర్మానింపబడినదని యిందు మూలముగ నోటీసు యివ్వడమైనది తురియా తెలవాడ, ఛార్టర్డు అకౌంటెంటు, శ్రీ జి రామానుజ రావుగారిని, కంపెనీ వ్యవహారములను వైండ్ అప్ చేయుటకు లిక్విడేటరుగా నియమించుటకు కూడా తీర్మానింపడమైనది

(సం) పి ఆర్ మి కె రంగారావు,
ఛేర్మన్

తేదీ: 22 6 53

అశోక్ (మద్రాసు)

ఇంకా మరి 3 వ వారం

వీనా రావు, ఎదీప్ కుమార్, ముబారక్, రోజా 3 ఆటలు, 2 45, 6 15, 9-80

సంగీతము: వి రామచంద్ర

డైరెక్టర్: నందలాల్ జస్వంతలాల్



క్రీడారంగం:

2-వ టెస్ట్ మొదటి ఇన్నింగ్సులో ఆస్ట్రేలియాపై బ్రిటన్ ఆధిక్యత

వింబుల్డన్ డబుల్సులో ఇండియన్ల ముందంజ. ప్రెసిడెన్సీ ఫుట్‌బాల్ ఫైనల్సుకు వింకో

లండన్, జూన్ 27: గురువారం నాడు ఇక్కడ లార్డ్సు క్రికెట్ గ్రౌండులో ప్రారంభమయిన ఆస్ట్రేలియా-ఇంగ్లండ్ రెండవ టెస్టు క్రికెట్‌లో ఈవేళ ఇంగ్లండుజట్టు మొదటి ఇన్నింగ్సులో 372 పరుగులు చేసి, మొదటి ఇన్నింగ్స్ స్కోర్లులో ఆస్ట్రేలియా కన్నా 26 పరుగులు హెచ్చుగా సాధించింది ఇందులో ఇంగ్లండ్ కౌడ్రెయ్ హాట్టన్ 145 పరుగులు, గ్రేమ్ 78 పరుగులు చేశారు ఇంగ్లండు ఇన్నింగ్సు అయిన తరవాత ఆస్ట్రేలియా తన రెండవ ఇన్నింగ్సును ప్రారంభించి 8 పరుగులకే తన కౌడ్రెయ్ హాట్టన్ గోల్పోయింది కాని మారిస్, మిల్లర్ లు దృఢంగా నిలిచి ఆట ముగింపు వేళకు స్కోరును 1 వికెట్ నష్టానికి 92 పరుగులవరకూ తీసుకువచ్చారు

విన్న ఒక్క వికెట్ నష్టానికి 177 పరుగులు చేసిన ఇంగ్లండ్ జట్టు ఈ వేళ మరి 195 పరుగులకు మిగిలిన 9 వికెట్లను గోల్పోయింది. విన్న 88 పరుగులు చేసిన హాట్టన్ మరి 62 పరుగులు చేయగా, 78 పరుగులు చేసిన గ్రేమ్ ఒక్క పరుగుమాత్రం కూడా చేయకుండా అవుటయినాడు ఇంగండ్ స్కోరును 5 వికెటు నష్టానికి 328 పరుగులు అయింది అంతివరకూ ముంచి ఇలాగానున్న ఇంగ్లండ్ ఆ తరవాత అతి త్వరలో మిగిలిన 5 వికెట్లనూ 44 పరుగులకే గోల్పోయింది

ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్‌లో 3 పరుగులకే హాట్టెట్ అవుటు కావటం చెడ్డగా కనిపించినప్పటికీ మారిస్, మిల్లర్ లు అవుటు కాకుండా మరి 98 పరుగులు చేశారు

ఆస్ట్రేలియా కాలర్తతో లిండ్వాల్ 28 పిచ్‌లలో 66 పరుగుల నష్టానికి 5 వికెట్లనూ (కెన్నెడీ, గ్రేమ్, బ్రౌన్, ఇవాన్స్, టెస్టర్), జాన్‌సన్ 91 పరుగులకు 2 వికెట్లనూ (హాట్టన్, బాట్సన్), మిల్లర్, కేనోడ్, జేనిడ్సన్‌లు తలా ఒక వికెట్ నూ తీసుకున్నారు.

ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్‌లో సాదాం 17 పరుగులకు 2 వికెట్లను (హాటెట్) తీసుకున్నాడు

మొదటి ఇన్నింగ్స్: ఆస్ట్రేలియా 346 (హాటెట్ 104, జేనిడ్సన్ 76, హార్వే 59, టెస్టర్ 105 కి 5, బారిల్ 77 కి 4). ఇంగ్లండ్- హాట్టన్ 145, కౌడ్రెయ్ 8, గ్రేమ్ 78, కాంప్టన్ 57, హాట్టన్ 4, టేయిలర్ 2, బ్రౌన్ 22, ఇవాన్స్ 0, బారిల్ 28, టెస్టర్ 1, కాడిక్ (అవుటు కాలేదు) 17 ఎక్స్ ట్రాలు 20 మొత్తం 372

ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్ హాటెట్ 3, మారిస్ (బాటింగ్) 55, మిల్లర్ (బాటింగ్) 58, ఎక్స్‌ట్రాలు 0, మొత్తం 1 వికెట్‌కు 96.

రేపు ఆదివారం ఆటలేదు.

వింబుల్డన్ టెన్నిస్

లండన్, జూన్ 27: శనివారం నుండి జరుగుతున్న వింబుల్డన్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలలో పురుషుల, స్త్రీలసింగిల్స్‌లో క్వార్టర్ ఫైనల్సుకు చేరుకున్నారు

ఈవేళ పోటీలలో తొమ్మిదో సీడ్ సంఘటన అమెరికన్ ప్రముఖుడు గార్డినర్ మలాయ్ టెన్నార్క్ యువకుడు కె నిల్సన్ చేతిలో ఓడిపోవటం పురుషుల డబుల్స్ రెండవ రౌండులో భారతప్రతినిధులు పరేంద్ర నాథ్, పరేష్ కుమార్‌లు హంగరీ ప్రతినిధులయిన ఆర్పాడ్, బయ్‌టార్‌లను ఓడించి (6 1, 7 5, 8-6, 6-1) మూడవ రౌండులోకి ప్రవేశించారు

మిక్స్‌డ్ డబుల్స్ మొదటి రౌండులో పరేంద్రనాథ్, మిస్ బూర్డ్యూ జే (ఫ్రాన్సు)లు, బ్రిటిష్ ప్రతినిధులు మిసెస్ వైట్, బ్రౌన్‌లను ఓడించారు (6-4, 6-1) కాని రెండవ రౌండులో వీరు ఇరాక్ ప్రతినిధి మొహాకాదీ, బ్రిటిష్ ప్రతినిధి మిస్ బాక్‌లచేతిలో ఓడిపోయినారు

ఈ వేళ ముగిసిన సింగిల్స్ నాలుగో రౌండు ఫలితంగా క్వార్టర్ ఫైనల్సుకు ఈ కింది వారు వచ్చారు

పురుషుల సింగిల్స్-(1) హోడ్ (ఆస్ట్రే) × వైన్‌నర్ (అమె) (2) రోజ్ (ఆస్ట్రే) × లార్సన్ (అమె) (3) జేంప్సన్ (స్వీడన్) × డ్రాబ్లీ (తుర) (4) రోజ్ వాల్ (ఆస్ట్రే) × నిల్సన్ (డెన్మార్క్)

స్త్రీల సింగిల్స్-(1) మిస్ హార్ (అమె) × మిస్ షెర్మన్ (కాంగరీ) (2) మిస్ వైట్ (అమె) × మిస్ కాంప్టన్ (అమె) (3) మిస్ బోడ్ (అమె) × మిస్ మూర్హెడ్ (ఆ) (4) మిస్ మూర్హెడ్ కాంగరీ (అమె) × మిస్ ఫిల్గర్ (జర్మనీ)

హైజంప్‌లో కొత్త ప్రపంచ రికార్డు

టోటన్ (పిన్లాండ్, యూ ఎస్ ఆ) జూన్ 27

అమెరికా ఒలింపిక్ హైజంప్ చాంపియన్ డాక్టర్ జేమ్స్ వెడెక్కడ అమెరికన్ ఎథిలిటిక్ చాంపియన్‌షిప్ పోటీలలో 6 అ 11½ అంగుళాల ఎత్తుమీదుగా కొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పాడు: పాత రికార్డును జూన్ 7 వ తేదీన లాస్ ఏంజలిస్‌లో అమెరికన్ ప్రతినిధి వెస్టర్ పీర్స్ స్థాపించాడు (అ 11 అం 1)

ప్రెసిడెన్సీ ఫుట్‌బాల్ సెమి ఫైనల్స్‌కు ఇంకో జట్టు

మద్రాసు, జూన్ 27 వేడెక్కడ 6 వ ప్రెసిడెన్సీ ఫుట్‌బాల్ టూర్నమెంటులో వింకో స్పోర్ట్స్ క్లబ్ (మద్రాసు) వి అండ్ సి మిల్స్ (మద్రాసు) జట్టును 2 గోలుల తేడాతో ఓడించి (8-1), ఫైనల్సులో ప్రవేశించింది మొత్తం గోలులన్నీ మొదటి సగంలోనే అయిపోయినవి రెండవ సగంలో ఎవ్వరూ గోలు చేయలేకపోయినారు మొదటి సగంలో గోలు చేసింది కాని, ఆ కంటె వి అండ్ సి జట్టులు తీస్కున్నది ఆ తరవాత వింకో వరసగా మరి రెండు గోలులు చేసింది రెండవ సగంలో వి. అండ్. సి కూడా విజృంభించి ఆటకట్టు గోలు చేయ ప్రయత్నించింది కాని, వింకో గోలరీ మూర్తి పొదుర్గంతో కాపాడాడు

వింకో తరఫున పచ్చిదానందం 1, తంగరాజ్ 2 గోలులను చేయగా వి అండ్ సి తరఫున జగన్నాథ్ ఒక గోలు చేశాడు

ఎవరెస్ట్ శిఖరానికి స్థానికమయిన పేర్లు

మరికొన్ని విశేషాలనుగురించి కర్నల్ హంట్ వివరణ

కలకత్తా, జూన్ 26: "ఎవరెస్ట్ శిఖరానికి స్థానికంగా ఏమీ పేరు లేదని సమ్ముఖం ప్రచారంలో ఉన్నందువల్ల, అక్కడ ఆ విషయమై విచారించాను పర్వతానికి దిగువన ఉన్న త్యాంగ్ బూచే గ్రామంలో కాపర్లు, తదితరులు తోమొలంగ్ మా అని పిలుస్తారు. నేపాల్‌లో అంతిటా సగర్ మాతా అని అంటారు" అని బ్రిటిషుజట్టు నాయకుడు కర్నల్ హంట్ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో చెప్పడించారు.

శిఖరమీదికి నడుచుతున్నప్పుడు, 27 చోట్ల అడుగుల ఎత్తున, తమకు కనిపించిన ప్రాణి ఒక పిట్టమాత్రమేనని, అది ఆ కొండ కొమ్ములమీద ఎగురుతూ కనిపించిందనీ, అది ఏపక్షో తెలియదనీ హిలరీ ఆ గోష్ఠిలో చెప్పడించారు.

దీనిమీద కర్నల్ హంట్ వివరిస్తూ దక్షిణపర్వతం మీద 26 చోట అడుగుల ఎత్తున తన చేరా విగ్గరమూడ రెండు పిట్టలు కనిపించినవని తెలియజేశారు తమ బృందంలో అనేక శాస్త్రాల్లో నిష్ణులయినవాళ్లు ఉన్నారనీ, వాళ్లు చాలా విషయాలమీద వివరాలను సేకరించి ఉంటారనీ ఆయన వివరించారు.

పర్వతం మీద కి బ్రిటిషు శేపాలీ, బర్మీరాజ్య సమితి పరిశోధకులను తమ వెంటనే తీసుకుని వెళ్లామనీ, టెన్సింగ్ కాను ఇండియా పతాకాన్ని తెస్తున్నటు కొంతిపైకి పరిశీలన తరవాత తెలియజేయగా, తాము ఒప్పుకున్నామనీ కూడా హంట్ తెలియజేశారు

పర్వతం పైకి వెళ్లినటు నిదర్శనం ఏమిటని అడిగ్గా, శిఖరంమీద హిలరీ తీసిన ఫొటోలే నిదర్శనమని హంట్ జవాబిచ్చారు హిలరీ శిఖరాన్ని మూడు పక్కలనుంచి ఫొటోలు తీశాడనీ, అది శిఖరంపైన ఉన్నప్పుడు మాత్రమే సాధ్యపడుతుందనీ ఆయన అన్నారు

హిలరీ తీయడాన్ని సమర్థిస్తూ, తాను శిఖరాన్ని ఉత్తరం పక్కనుంచి కన పడేట్టుగా కూడా తీశానని, ఇది శిఖరం కొనమీద వెళ్లినప్పుడు మాత్రమే సాధ్యపడుతుందనీ ఆయన అన్నారు

అంతేకాక తాను శిఖరంపైకి వెళ్లడానికి ముందులో చెక్కిన మెట్లను కూడా ఫొటో తీసినట్లు కూడా హిలరీ తెలియజేశారు.

ఎవరెస్ట్ శిఖరం ఎక్కటంలో అంతకు పట్టుదలమీదనటానికి కారణం ప్రపంచంలోకల్లా ఎత్తుగా ఉండి, మానవజాతిని సవాలు చేయుటమేనని, ఆ సవాలును మానవుల ఆకర్షించిందని కర్నల్ హంట్ అన్నారు. ఇతరశిఖరాలు ఇట్లా మానవజాతిని సవాలు చేయలేదని కూడా అన్నారు.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం డార్జీలింగ్‌లో స్థాపించ తలపెట్టిన పర్వతారోహణ శిక్షణ కేంద్రాన్ని ప్రశంసించారు.

మైసూరుకు ఒరిస్సా రాగి, జొన్నలు

బెంగుళూరు, జూన్ 26: ఒరిస్సాలో మిగులుగావున్న రాగి, చిన్న జొన్నలను, మైసూరు తమకోసం కొనడానికి మైసూరు ప్రభుత్వం అనుమతించింది ఈ ధాన్యాలు ఒరిస్సానుంచి ఎగుమతి కావడానికి భారత ప్రభుత్వం అనుమతించినది ఒక పత్రికా ప్రకటన తెలుపుతున్నది మూడవ పంచవర్ష ప్రణాళిక ప్రకారం మైసూరు ప్రభుత్వం అంగీకరించింది.

నిరుపయోగ విద్యావిధానం

పూర్తిగా మారాలని రాష్ట్రపతి ఉద్బోధ

ఖాట్రా, జూన్ 26: ప్రస్తుత విద్యావిధానం వల్ల తమకుతగుబటుకాలుకు, దేశానికి ప్రయోజనకరం కాని బారి సంఖ్య, అందరికీ భారీగా పుంజీ బారి సంఖ్య, పెరుగుతూ వుండడం శోచనీయమనీ ఆధ్యక్షుడు శ్రీ రాజేంద్ర ప్రసాద్ యిక్కడ కళాశాలవారం ప్రసంగించారు

తమ స్వగ్రామంలో తన సోదరుడు మహేంద్రప్రసాద్ పేర కట్టిన పాఠశాలల భవనాన్ని ప్రారంభిస్తూ అధ్యక్షుడు యిలా అన్నారు పాఠశాలలలోను, కళాశాలల్లోను అర్థంచిన జ్ఞానము స్థానికుల అవసరాలకు తీర్చడానికి గ్రామజీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకుని పోవడానికి ఉపయోగపడడంలేదు విద్యార్థి అర్థించిన జ్ఞానము గ్రామసంఘానికి ఉపయోగపడడం లేదు

విద్యావిధానాన్ని వెంటనే పూర్తిగా మార్చివేయాలి ఇందుకు ప్రభుత్వం పూనుకోడం అవసరమే దీనప్పటికి ప్రస్తుత విద్యావిధానికి స్థానిక అవసరాలకన్నా మేర్పడిన అంతరాన్ని ప్రజలు గ్రహించి మార్పుతీసుకొనిరావాలి గ్రామాలనుండి ఈ మార్పు రావల్సివున్నది"

నిరుద్యోగుల సంఖ్య పెరుగుదల

న్యూఢిల్లీ, జూన్ 26: ఏప్రిల్‌లో 5,55,417 మంది నిరుద్యోగులు ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలలో రిజిస్టరయి వుండగా మేలో 4,66,224 మంది రిజిస్టరయినారు వీరిలో 16,925 మందికి ఉద్యోగాలు చూపారు ఏప్రిల్‌లో 16,258 మందికి మాత్రమే ఉద్యోగాలు చూపారు కార్మికశాఖ శిక్షణ పథకము నమనుసరించి జిల్లాలవారి వివిధ శిక్షణ కేంద్రాలల్లో 2,188కరణాకులు శిక్షణ పొందుతూ వుండిరి వీరుగాక కేంద్ర శిక్షణాలయంలో బోధనాధ్యయనము చేస్తున్న వారి సంఖ్య 95. వీరుగాక అప్రెంటిసులో 487 మంది శిక్షణ పొందుతూ వుండిరి

విమాన సర్వీసులపై కేంద్ర అధ్వర్యం

అనుకూల పరిస్థితులలో ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 26: ఈ దేశంలో క్రమబద్ధము, ఏకీకృతము అయిన విమాన సర్వీసులు ప్రారంభించడానికి చాలా కాలం పట్టుతుందని తెలుస్తున్నది ప్రస్తుత విమాన సర్వీసులను ఆగస్టు 1 వ విమాన కార్పొరేషన్లు స్వీకరించిన తరువాత గూడా ఈ సంవత్సరాంతం వరకు ప్రస్తుత సర్వీసులవే నడుస్తాయని తెలుస్తున్నది ఆగస్టు 1 తేదీనుంచిగాక అక్టోబరు 1 నుంచి విమాన సర్వీసులను ప్రభుత్వం స్వీకరించి నట్లయితే ప్రారంభం అవడం చాలామంది తలుస్తున్నారు మొదటిది బాగా కాలంలో విమాన ప్రయాణాలు చాలా తక్కువగా వుంటవి కొన్ని విమానాల్లో రోజుకు యిద్దరు ప్రయాణీకులను మాత్రమే బుక్ చేసుకున్నారు అక్టోబరు 1 నుంచి విమాన సర్వీసులను స్వీకరించి నట్లయితే ప్రారంభం అవడం కూలంగా వుండేదికాదు మూడు నెల్లు వ్యవధి వుండడంవల్ల ప్రభుత్వం వారు సర్వీసులకు కొత్త యేర్పాట్లు చేయడానికి, ఏకీకరణ విధానాన్ని కొనసాగించడానికి అవకాశం వుండేది ఇప్పుడు ప్రభుత్వంవారు విమాన సర్వీసులను స్వీకరించిన తరువాత వాటిని క్రమబద్ధం చేసే పనులు జరగాల్సి వుంటుంది వాటాకాలంలో ప్రయాణీకులు యెక్కువగా వుండక పోవడంవల్ల ఆర్థికంగా ప్రభుత్వం వారికి నష్టం కలుగుతుంది పనంతో ప్రభుత్వం వారు జాతీయ విమాన సర్వీసులను ప్రారంభించాల్సి వుంటుంది స్వ వి

కార్మికులకు గృహ నిర్మాణం

బొంబాయి, జూన్ 26: 4½ కోట్ల రూపాయల ఖర్చుతో పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు, శరణార్థులకు యిండ్లు కట్టించే బ్రహ్మాండమైన, కార్యక్రమమును బొంబాయి ప్రభుత్వం ప్రారంభించింది. రాష్ట్రమంతటి విభాగాల్లో ఈ సంవత్సరం 5050 యిళ్లు కట్టుకొనుటకు వీటికి 2 కోట్ల 15 లక్షల రూపాయల ఖర్చవుతుంది బొంబాయి, పోర్బందర్, అహమ్మదాబాదులలో ఈ యిళ్లు కట్టుకొనుటకు కార్మికులకు యిప్పటికే కార్యక్రమమును శీఘ్రంగా జరిగించాలని భారత ప్రభుత్వం రాష్ట్రీయ ప్రభుత్వాన్ని కోరిందని తెలుస్తున్నది

'బీ' తరగతి రాష్ట్రాల సహాయ సంఘం

పూనాసమావేశం సమాప్తి

పూనా, జూన్ 26 'బి' తరగతి రాష్ట్రాలకు ప్రత్యేకంగా సహాయం చేయడానికి భారత ప్రభుత్వంవారు గాడ్గిల్ అధ్యక్షతన స్థాపించిన సంఘం ముగ్గురు సభ్యులతో పూనాలో సమావేశం నేడు యిక్కడ పరూ ప్రారంభమైంది

సంస్థానాలను భారత యూనియనులో కలిపివేయడంవల్ల 'బి' తరగతి రాష్ట్రాలలో యేర్పడిన వ్యవస్థను గూర్చి సభవారు చర్చించారు.

సంఘంవారు రేపు రాజకోట వెళ్ళి ద్వితీయ సమావేశాన్ని అక్కడ జరుపుతారు.

జపానులో ఘోర మైన వర్షాలు

వదులు పొంగి పారినందున 26 మంది మరణం

టోక్యో, జూన్ 26: జపాన్ పశ్చిమదీవి అయిన క్యుషూలో 15 ఏళ్ళు తమ మధ్య ఎన్నడూ కురియనంతి విపరీతంగా వర్షాలు కురిశాయి ఇందువల్ల వదులు పొంగి పారాయి. ఫలితంగా 20 మంది మృతిచెందారు 80 మంది కొట్టుకుపోయారు 62 మంది గాయపడ్డారు

వరదలు పొంగి రైలుపట్టాలనూ, రోడ్లనూ ఛేదించివేశాయి భూమి కుంగిపోయింది పోలీసులురక్షణకార్యకలాపాలలో అమెరికా సేనలనుంచీ, జపాన్ సేనలనుంచీ సహాయంచేశారు,

---

ఈజిప్ట్ రిపబ్లిక్

బ్రిటన్ పరిగణన

లండన్, జూన్ 26 బ్రిటన్ నేడు ఈజిప్టన్ రిపబ్లిక్‌ను పరిగణించి సంబంధాలను నేడు ఏర్పాటు చేసుకుంది

బ్రిటిషు ప్రభుత్వం వారు నేడు ఈజిప్టు రాజరికంనుంచి గణరాజ్య పద్ధతికి మారినట్లు అందజేయబడిన సమాచారాన్ని గురించినట్లు ఒక ఉత్తరాన్ని లండన్‌లోని ఈజిప్టు రాయబారికి పంపివున్నట్లు బ్రిటిషు విదేశాంగ కార్యాలయంవారు నేడు ప్రకటించారు

అంటే ఈ రెండు దేశాల మధ్య ఇప్పుడు రాయబారి సంబంధాలు నెలకొన్నాయని దీనివల్ల అర్థం అవుతున్నది బ్రిటన్ ఇక ఈజిప్టుతో "నేజారీ" సంబంధాలను గూడా ఏర్పాటు చేసుకోవలసి వుంది.

ఇజ్రాయిల్‌మీద ఫిర్యాదు ఉపసంహరణ

ఈజిప్టు నాకాపాడారీను ఇజ్రాయిల్ పట్టుకొన్నందుకుగాను అధిక్షేపణ తెల్పుతూ భద్రతా సంఘానికి పంపిన ఫిర్యాదును ఈజిప్టు నేడు ఉపసంహరించుకుంటున్నట్లు, ఆ సంఘంవారికి తెలియజేసింది ఈనౌకను ఈజిప్టుకు తిరిగి ఇచ్చివేయడానికి అంగీకరించింది

సిర్పూరు కార్మికుల నిరసన దినం

హైదరాబాదులో రేపు జరపడానికి నిర్ణయం

హైదరాబాదు, జూన్ 27: రేపు 30 వ తేదీనాడు హైదరాబాదు నగరంలో సిర్పూరు కార్మికుల దినం జరపడానికి ఇవ్వాళ ఉదయం సుల్తాన్ బజార్ సంఘం అధ్యక్షులు వి. యస్ సుబ్రహ్మణ్యంగారి యింట జరిగిన ఇండియన్ సేమనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు, హైదరాబాదు సుల్తాన్ బజార్ సంఘం ప్రతినిధుల సభలో నిర్ణయింపబడింది. అనాడు నగరంలో ఊరేగింపులూ, బహిరంగ సభలూ జరిపి, మొన్న 28 వ తేదీనాడు సిర్పూరులో పోలీసుల గాలించిన అత్యాచారాలను ఖండిస్తూ తీర్మానాలు చేస్తారు. (స్వ వి)

ఉస్మానియా తాత్కాలిక వైస్ ఛాన్సలర్

ఆర్టు కళాశాల ప్రిన్సిపాల్ దొరస్వామిగారి నియామకం

హైదరాబాదు, జూన్ 27: కాకతీయ విశ్వవిద్యాలయాల మహాసభలో పాల్గొనడానికై ఇంగ్లండు వెళ్లియున్న డాక్టరు యస్ భగవంతంగారు తిరిగి వచ్చేదాకా - జూలై 31 వ తేదీ వరకూ ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని విధుల నన్నిటినీ విశ్వవిద్యాలయ ఆర్టు కళాశాల ప్రిన్సిపాలు యం యస్ దొరస్వామిగారు నిర్వహిస్తుంటారు. (స్వ వి)

సాహితీ సమ్మేళనము

మహబూబ్‌నగర్, జూన్ 21: హిందీ ప్రేమీ మండలి వార్షికోత్సవ సందర్భంలో గా పుట్టపర్తి శ్రీనివాసాచారి అధ్యక్షతన సాహిత్య సమ్మేళనం జరిగినది అధ్యక్షులు కావ్య దాని విశేషం గురించి ప్రసంగించారు. శ్రీ రెడ్డి నారాయణరెడ్డి పద్మావతుడు, అనే కవిత, నవ్వని పువ్వు, అనే గేయగాటకము గానంచేశారు. శ్రీ సిద్ధయ్యశాస్త్రి 'దేశాలు-అశ్రు' పరిస్సు పై సూర్యోదయం' అను కన్నడ కవితను, అశ్వత్థనారాయణగారు 'ఆశయ' అను హిందీ కవితను గానం చేశారు కార్యదర్శి పందలలో సభ ముగిసినది

పటేల్ స్మారక నిధి వినియోగం

స్థానిక సంఘాల ఏర్పాటు: కట్టూ ఆదేశం

హైదరాబాదు, జూన్ 26 గ్రామపంచాయితీ కార్యకలాపాల అభివృద్ధికై సర్దారు పటేల్ నిధి నేకరించడానికి గాను కాంగ్రెసు కార్యవర్గంవారు ఏర్పాటు చేసిన కేంద్రసంఘం కన్వీనరుగా నియమింపబడిన యూనియన్ హోంమంత్రి కాట్జు పైలాపాక్షిస్టుగారు స్థానిక సంఘాలు ఏర్పాటు చేయమని సూచిస్తూ వివిధ రాష్ట్రాల ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులకూ, కాంగ్రెసు కార్యవర్గ సభ్యులకూ, కాంగ్రెసు కార్యవర్గ సభ్యులకూ, కార్యదర్శులకూ, పంపిన సర్క్యులరులో తెలిపారు

కాట్జు ప్రభుత్వ కార్యకలాపాలు అభివృద్ధికై సర్దారు పటేల్ నిధి నేకరించడానికి గాను కాంగ్రెసు కార్యవర్గంవారు ఏర్పాటు చేసిన కేంద్రసంఘం కన్వీనరుగా నియమింపబడిన యూనియన్ హోంమంత్రి కాట్జు పైలాపాక్షిస్టుగారు స్థానిక సంఘాలు ఏర్పాటు చేయమని సూచిస్తూ వివిధ రాష్ట్రాల ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులకూ, కాంగ్రెసు కార్యవర్గ సభ్యులకూ, కార్యదర్శులకూ, పంపిన సర్క్యులరులో తెలిపారు

పటేల్ స్మారక నిధి వినియోగించవలసిన పద్ధతి పటేల్ స్మారక నిధి నేకరించడానికి గాను కాంగ్రెసు కార్యవర్గంవారు ఏర్పాటు చేసిన కేంద్రసంఘం కన్వీనరుగా నియమింపబడిన యూనియన్ హోంమంత్రి కాట్జు పైలాపాక్షిస్టుగారు స్థానిక సంఘాలు ఏర్పాటు చేయమని సూచిస్తూ వివిధ రాష్ట్రాల ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులకూ, కాంగ్రెసు కార్యవర్గ సభ్యులకూ, కార్యదర్శులకూ, పంపిన సర్క్యులరులో తెలిపారు

అంటే ఈ రెండు దేశాల మధ్య ఇప్పుడు రాయబారి సంబంధాలు నెలకొన్నాయని దీనివల్ల అర్థం అవుతున్నది బ్రిటన్ ఇక ఈజిప్టుతో "నేజారీ" సంబంధాలను గూడా ఏర్పాటు చేసుకోవలసి వుంది.

ఇజ్రాయిల్‌మీద ఫిర్యాదు ఉపసంహరణ

ఈజిప్టు నౌకపాడారీను ఇజ్రాయిల్ పట్టుకొన్నందుకుగాను అధిక్షేపణ తెల్పుతూ భద్రతా సంఘానికి పంపిన ఫిర్యాదును ఈజిప్టు నేడు ఉపసంహరించుకుంటున్నట్లు, ఆ సంఘంవారికి తెలియజేసింది ఈనౌకను ఈజిప్టుకు తిరిగి ఇచ్చివేయడానికి అంగీకరించింది

సిర్పూరు కార్మికుల నిరసన దినం

హైదరాబాదులో రేపు జరపడానికి నిర్ణయం

హైదరాబాదు, జూన్ 27: రేపు 30 వ తేదీనాడు హైదరాబాదు నగరంలో సిర్పూరు కార్మికుల దినం జరపడానికి ఇవ్వాళ ఉదయం సుల్తాన్ బజార్ సంఘం అధ్యక్షులు వి. యస్ సుబ్రహ్మణ్యంగారి యింట జరిగిన ఇండియన్ సేమనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు, హైదరాబాదు సుల్తాన్ బజార్ సంఘం ప్రతినిధుల సభలో నిర్ణయింపబడింది. అనాడు నగరంలో ఊరేగింపులూ, బహిరంగ సభలూ జరిపి, మొన్న 28 వ తేదీనాడు సిర్పూరులో పోలీసుల గాలించిన అత్యాచారాలను ఖండిస్తూ తీర్మానాలు చేస్తారు. (స్వ వి)

రేడియో

మంగళవారం జూన్ 30 వ తేదీ

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15నుంచి రాము (వి) వరె 7 30 సుప్రభాతం వరె 8 అంగముల వార్తలు

మ॥ 1 మద్రాసు (ఎ) వరె 1 40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 4 వాద్యసంగీతం (వి).

సా॥ 5 30 ఎస్ రంగనాథన్ (గాత్రం) 5-50 శ్రీమతి బ్రహ్మయ్య శాస్త్రి వయొలిన్ 6 10 స్థానిక ప్రకటనలు వాతావరణం 6-15 సంగీత శిక్షణ 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 గీతమంజరి (వి) 7 45 వాద్యబృందము రామప్పావిడీడీ, తర్ కృతులు 8 ఎస్ రంగనాథన్ (గాత్రం) 8-30 శ్రీమతి బ్రహ్మయ్య శాస్త్రి: వయొలిన్, 9 ఆంగ్లమున వార్తా 9-15 అంటే నిటబిన్సు (వా ప్రసంగం ఆంగ్లం).

మద్రాసు (ఎ)

ఉ 7 వ్యాయామం, 7-15 తమిళ మరుసటి వార్తలు 7-30 తిరువాయిరు ఎస్ విశ్వనాథం, 8 ఆంగ్లమున వార్తలు

మ 12-30 టి కె కీరా కామత్ (గాత్రం) 1 మహిళా మండలి, 1-30 గీతమంజరి (వి) 1-40 హిందీలో వార్తలు 1-50 గానమంజరి (వి) 2 తమిళ మరుసటి వార్తలు. 2-10 మద్రాసు (వి) వరె

సా 4 మద్రాసు (వి) వరె, 4 30 పాశ్చాత్య సంగీతము

సా॥ 5-30 కమల కాకా ధాత్ వయొలిన్ 6 ఆంగ్లమున వార్త

సిద్ధేశ్వరం, గండికోట, తుంగభద్ర ఎగువ కాల్వలను ప్రణాళికలో చేర్చాలి

నందికొట్కూరులో రాయలసీమ ఇర్రిగేషన్ మహాసభ తీర్మానం

కర్నూలు, జూన్ 27 సిద్ధేశ్వరం, గండికోట ప్రాజెక్టులను, తుంగభద్ర ఎగువ కాలువల నిర్మాణపథకాన్ని పంచవర్ష ప్రణాళికలో చేర్చమని భారతప్రభుత్వాన్ని అభ్యర్థించుతూ ఇక్కడికి సుమారు 18 మైళ్ల దూరంలోనున్న నందికొట్కూరులో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు నీలం సంజీవ రెడ్డిగారి అధ్యక్షతన ఈవేళ జరిగిన రాయలసీమ ఇరిగేషన్ మహాసభలో తీర్మానించారు.

ఆ సభకు మంది రైతులు, రాయలసీమ శాసనసభ్యులు ఈసభకు హాజరైనారు. ఏడు జతల ఎడ్లబండిలో జాయకులను చుట్టి శోభాయాత్రతో పూరికించారు ప్రత్యేకంగా అలంకరించబడిన సభా మంటపమునకు జాయకుల చేరిన తరువాత అహ్వాన సంఘాధ్యక్షుడు ఎమ్ సుబ్బారెడ్డిగారు సభికులకు స్వాగతం చెబుతూ యిలా అన్నారు

"గడచిన దశాబ్దాలలో రాయలసీమ పడిపడి తెచ్చుకొనుటకే ఉరయింది ప్రాంతీయ పథకాలు మహాయి కార్యక్రమానికి ఇంతవరకు 30 కోట్ల రూపాయలు వెచ్చించబడినవి కృష్ణా, తుంగభద్ర, పెన్నానదులు మన ఆంధ్రదేశంలో ప్రవహిస్తున్నవి ఈ నదులకు పథకం గా ఆనకట్టలు నిర్మించితే చేలాది ఎకరాల భూమిని పారులోకి తీసుకురావచ్చు సిద్ధేశ్వరం, గండికోట, తుంగభద్ర ఎగువ కాలువ ఆనకట్టల నిర్మాణం జరిగితే మొత్తం 13 లక్షల ఎకరాల భూమి అదనంగా పారులోకి వచ్చి రాయలసీమ నుంచి కరువును శాశ్వతంగా తుడిచిపెట్టడం సులభసాధ్యం కాగలదు రాయలసీమ అభివృద్ధికి వినియోగపడే పెద్ద ఆనకట్టలు, చిన్న నీటి వనర్లఅభివృద్ధిప్రణాళికలు మొట్ట మొదట అమలు జరుపబడగలవని ఆంధ్రరాష్ట్ర బిలంలో పే శ్రీ భాగ్ ఒడంబడిక పనుసరించి హామీ యివ్వబడినవి విష్టపి చేస్తున్నారు ఇది వరకే పరిశీలనలో పూర్తయిన సిద్ధేశ్వరం ప్రాజెక్టు మన పదలిపేస ఇంకా పరిశీలనలు జరుగవలసిన నందికొండ ప్రాజెక్టును ముందు నిర్మించవలసిన ఖోస్లా కమిటీ వారు సూచించడం శోచనీయం

"ముంచినీటి పారుదల సౌకర్యాలు లేక ఒకచెంప రాయలసీమ నిరంతర క్షామంతో బాధపడుతూండగా, ఇప్పటికే నీటిపంపదలతో తూలుగుతున్న కర్నూలు జిల్లావారు నందికొండ ప్రాజెక్టు ముందర నిర్మించండని ఆందోళన పాగించడం విచారకరం ఆంధ్రరాష్ట్రాదాయంలో సగభాగాన్ని రాయలసీమ సర్వతోముఖాభివృద్ధికి వినియోగించవలసిన విజ్ఞప్తి చేస్తున్నాను"

నందికొట్కూరు తాలూకా కాంగ్రెసు అధ్యక్షుని విజ్ఞప్తి

తదనంతరం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి మంత్రులు రంగారెడ్డి, పంతబయ్యగారలకు నందికొట్కూరు తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు విజ్ఞప్తులను సమర్పించారు మిలువస్త్రాలతో పోటి చెయ్యలేక యీ తాలూకాలోని అరువేలమంది చేనేత పారిశ్రామికులు ఒక పూట తిండితో పస్తులుంటున్నారని ఆయన ఆ విజ్ఞప్తులలో వివరించారు శోకితులు, చీరలు, తువాలులకు మిల్లులలో తయారు చేయబడాలని విజ్ఞప్తిచేశారు. తూటాలాకోలని ప్రతి పథకాలలోను గృహనిర్మాణ సహకార సంఘాల నేర్పాటుచేసి ప్రతి చేనేత పారిశ్రామిక కుటుంబానికి గృహవసతి కలిగించవలసిన కూడా ఆయన విజ్ఞప్తి చేశారు

మంత్రి సంజీవయ్యగారి ప్రసంగం

అంతకుముందు మంత్రి డి సంజీవయ్యగారు జాతీయ పతాకావిష్కరణోత్సవం జరుపుతూ రాయలసీమ అభివృద్ధికి వినియోగపడే మేజర్, మైనర్ ఇరిగేషన్ ప్రణాళికలపట్ల కేంద్రప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధవహించి వెంటనే వాటిని అమలుజరిపితే తప్ప గాని రాయలసీమకు మోక్షం లేదన్నారు.

ప్రారంభోపన్యాసం

మంత్రి ఎన్ రంగారెడ్డిగారు సభను ప్రారంభించుతూ రాయలసీమ అభివృద్ధికి భక్తవాత్సల్యసంఘం సూచనలు ఏవిధంగాను వినియోగపడగలవన్నారు రాయలసీమ అభివృద్ధికి ఆ సూచనల ప్రకారం మద్రాసు ప్రభుత్వం చేయగలిగినదేమీ లేదంటూ మంత్రి రంగారెడ్డిగారు ఇంకా యిలా అన్నారు:

"ఖోస్లా కమిటీ సిఫార్సులను అనుసరించి కర్నూలు, కడప జిల్లాల ప్రజలకు నీటిపన్నుల అభివృద్ధి విషయంలో చాలా ఇబ్బందిపడి పోతున్నారు రాయలసీమ అభివృద్ధికి సన్నీకృతుడుయుండి నా ఏకోచిన్న సూచనలు చేశాను నందికొండ ప్రాజెక్టు ముందర అమలుజరపడానికి ఖోస్లా కమిటీవారు కృతనిశ్చయులైనారు కుడివారు కెనాలుకంటే ఎక్కువ తగినంత శ్రద్ధగా కృషి చేయుక పోవడమే ఇంజనీరింగు శాఖలో మరో భావుకు పెంచిన ఉద్యోగుల ప్రాబల్యం ఎక్కువగా వున్నందువలనే ఇన్ని పంచవర్షాలు నుంచి ఆంధ్రదేశాభివృద్ధికి తగినంత కృషి జరుగలేదు వర్షాధారం జిల్లాలలో రాయలసీమ జిల్లాల ప్రజలకుగల విశేషాలు విస్మరించి వారి సహకారంతో సిద్ధేశ్వరం, గండికోట ప్రాజెక్టులు, తుంగభద్ర ఎగువ కాలువ నిర్మాణ పథకం పంచవర్ష ప్రణాళికలో చేర్చడానికి మనం కృషి చెయ్యాలి"

తరువాత సభవారు అడి విధంగా ఒక తీర్మానం చేశారు.

తీర్మానం చెన్నూరు అనంతపురం జిల్లా శాసన సభ్యుడు సి సుబ్బారాయుడు, కడపజిల్లా శాసన సభ్యుడు ఆదినారాయణ రెడ్డిగారలు ప్రసంగిస్తూ తుంగభద్ర ఎగువ కాలువ నిర్మాణం గురించిన పరిశోధనలు అక్కడుడు మొదటి నేదీకి పూర్వమే మద్రాసు ప్రభుత్వం జరిపించాలని విజ్ఞప్తి చేశారు

అటు పిమ్మట అనంతపురం జిల్లా శాసన సభ్యుడు పంచా నారాయణప్ప గారు సుమారయిన తీర్మానం చదువుతుండగా బ్రాహ్మణ కమ్యూనిస్టు శాసన సభ్యుడు సి పుల్లారెడ్డిగారు ఆ తీర్మానం విషయం విర్రయ సభిలో యాహాం దించబడిన విధంగానేదని అభ్యంతరం చెప్పారు సభికు అధ్యక్షుడి వహించిన సంజీవరెడ్డిగారు ఆ యా సను మార్చేసు న్నారు అల్లరిచేస్తే సహించదున్నారు. అందుకు పుల్లారెడ్డి గారు తమ అభ్యంతరం లేదన్నారు సభికులు పంచవర్ష ప్రణాళికలో రాయలసీమ జిల్లాలకు సంబంధించి పరిశోధనలు జరపడం అవసరమని మద్రాసుప్రభుత్వం నిర్ణయించింది పంచవర్ష ప్రణాళికలో యూజేండ్లు గడిచిపోయినవి. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో పాటు ప్రజలబద్ధ ఋణాలు సేకరించి తాను తిల పెట్టిన ప్రణాళికలను పూర్తి చేయవలసిన రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్యంచింది ఈ సంవత్సరం కూడా మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలబద్ధ ఋణాలు సేకరించనున్నది ఈ మొత్తంలో ఆంధ్ర ప్రాంతంనుంచి వసూలు చేయవలసిన మొత్తం ఆంధ్రప్రాంతానికి కేటాయించబడగలదని హామీ యివ్వబడ్డాను"

తరువాత నీటి వనర్ల అభివృద్ధి ప్రణాళికలు అమలు జరిపే విషయంలో కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయము గురించి ప్రస్తావిస్తూ మంత్రి రంగారెడ్డిగారు ఇలా అన్నారు.

"ఈ విషయంలో కేంద్రప్రభుత్వ వైఖరి అంత సహాయకారిగా లేదు. వారు పెట్టే షరతులు అనుకూలంగా లేవు. ఈ సహాయంతో అమలు జరిపే ప్రణాళికలవల్ల నూటికి రెండున్నర పంతులు ఆదాయంగా తిరిగి రావాలనీ, అభివృద్ధి పన్నుగా నూటికి 37½ రూపాయలు వసూలు చేస్తే అంతే మొత్తం గ్రాంటుగా యివ్వబడగలదని వారు అంటున్నారు. దురదృష్టవశాత్తు మేమిటంటే ఈ సందర్భంలో అనేక సంఘాలు నియమించ బడుతున్నవి చివరికి వాటి వల్ల ఒక్కటేమీ జరగడంలేదు ఛత్రపతి శివాజీ సంఘం ఆటువంటి వాటిలో ఒకటి రాయలసీమలో కరువు పరిస్థితులను పరిశీలించి తన్నివారణకు తగు సూచనలు చేసే నిమిత్తం ఆ సంఘం నియమించబడింది ఆ సంఘంవారు అక్కడక్కడ పర్యటించి ఎనుక వెన్నాడు ఆనకట్ట నిర్మించాలని సూచించారు కాస్తవానికి ఆ ఆనకట్ట ఇదివరకే నిర్మాణంలో వున్నది పైగా తమ రాష్ట్రంలో నిర్మించే ఆనకట్టల ఖర్చును మద్రాసు ప్రభుత్వమే భరించాలని కూడా ఆ సంఘం సూచించింది డబ్బులేదని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి చెప్పితే, కొన్ని పనులు నిలిపివేసి మిగతా వాటిని పూర్తి చెయ్యమన్నారు తుగ్గభద్ర జరుగుతున్న పనులు నిలిపి చేయడం ఎందుకో అర్థం కావడంలేదు

"ఇదు నివారణ కార్యక్రమాలకు శేటాయింత బడిన 15 కోట్ల రూపాయలలో తగినంతకాకం ఇవ్వనుని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది అదంతా భారత ప్రభుత్వనిధి అనీ, కనీ కేంద్రాల నిర్వహణకు మాత్రమే ఆ నిధిమంచి డబ్బు ఇవ్వబడుతుందనీ, ఆ విషయంలో మరి రాను రాష్ట్రానికి రెండు కోట్ల రూపాయలు ఇవ్వబడుతుందనీ పరుధానం వచ్చింది"

అధ్యక్షోపన్యాసం

తదుపరి ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు నీలం సంజీవ రెడ్డిగారు అధ్యక్షోపన్యాసంలో ఇలా అన్నారు:

"తుంగభద్ర ఎగువ కాలువ నిర్మాణ పథకం పంచవర్ష ప్రణాళికలో చేర్చబడక పోవడానికి ప్రధాన కారణం ఆ విషయంలో మద్రాసు ప్రభుత్వం తగినంత శ్రద్ధగా కృషి చేయక పోవడమే ఇంజనీరింగు శాఖలో మరో భావుకు పెంచిన ఉద్యోగుల ప్రాబల్యం ఎక్కువగా వున్నందువలనే ఇన్ని పంచవర్షాలు నుంచి ఆంధ్రదేశాభివృద్ధికి తగినంత కృషి జరుగలేదు వర్షాధారం జిల్లాలలో రాయలసీమ జిల్లాల ప్రజలకుగల విశేషాలు విస్మరించి వారి సహకారంతో సిద్ధేశ్వరం, గండికోట ప్రాజెక్టులు, తుంగభద్ర ఎగువ కాలువ నిర్మాణ పథకం పంచవర్ష ప్రణాళికలో చేర్చడానికి మనం కృషి చెయ్యాలి"

తరువాత సభవారు అడి విధంగా ఒక తీర్మానం చేశారు.

తీర్మానం చెన్నూరు అనంతపురం జిల్లా శాసన సభ్యుడు సి సుబ్బారాయుడు, కడపజిల్లా శాసన సభ్యుడు ఆదినారాయణ రెడ్డిగారలు ప్రసంగిస్తూ తుంగభద్ర ఎగువ కాలువ నిర్మాణం గురించిన పరిశోధనలు అక్కడుడు మొదటి నేదీకి పూర్వమే మద్రాసు ప్రభుత్వం జరిపించాలని విజ్ఞప్తి చేశారు

అటు పిమ్మట అనంతపురం జిల్లా శాసన సభ్యుడు పంచా నారాయణప్ప గారు సుమారయిన తీర్మానం చదువుతుండగా బ్రాహ్మణ కమ్యూనిస్టు శాసన సభ్యుడు సి పుల్లారెడ్డిగారు ఆ తీర్మానం విషయం విర్రయ సభిలో యాహాం దించబడిన విధంగానేదని అభ్యంతరం చెప్పారు సభికు అధ్యక్షుడి వహించిన సంజీవరెడ్డిగారు ఆ యా సను మార్చేసు న్నారు అల్లరిచేస్తే సహించదున్నారు. అందుకు పుల్లారెడ్డి గారు తమ అభ్యంతరం లేదన్నారు సభికులు పంచవర్ష ప్రణాళిక

కుందూనది వెంబడి లిఫ్ట్ ఇరిగేషన్ సౌకర్యాలు

కోయిలకుంట్ల తాలూకా కాంగ్రెసు విజ్ఞప్తి

కోయిలకుంట్ల, జూన్ 25: కోయిలకుంట్ల తాలూకా కాంగ్రెసు కమిటి పర్యవధ్య సమావేశము యీ నెల 22 వ తేదీ పాలెవరము గ్రామములో జరిగెను. శ్రీ వెంకటకుబ్బయ్యగారి అధ్యక్షతన జరుపబడినది. ఈ సమావేశములో అధ్యక్షులు శ్రీ వెంకటకుబ్బయ్యగారును, శ్రీ జాగిరెడ్డిగారును, శ్రీ ఓబులరెడ్డిగారును ప్రస్తుత రాజకీయ విషయములను గూర్చియు ఆంధ్రరాష్ట్రమును గూర్చియు, ప్రాజెక్టులను గూర్చియు పుష్కలంగా చర్చించారు.

కర్నూలు పట్టణము ఆంధ్రరాష్ట్రమునకు కేంద్రనగరముగా యేర్పాటు చేయుటకు ఆంధ్ర రాష్ట్ర సభ్యుల సమ్మతిపరచిన శ్రీయుతులు నీలం సంజీవరెడ్డిగారికి, ప్రకాశం పంతులుగారికి పభి అభినందనములు తెలియచేశారు.

ఎల్లప్పుడు కరువు కాటకాలు అనుభవించుచున్నదని లోయలో కుందూనదిగట్టు వెంబడి లిఫ్టుఇరిగేషన్ పద్ధతులను ప్రభుత్వమువారు వెలకొల్పు జరపినదిగా పభివారు ప్రభుత్వాన్ని కోరారు.

కోవెలకుంట్ల, ఆళ్లగడ్డ లకు దూరములో నున్న పొన్నాపాడు గ్రామమునందు కాకి కొబాల్ పైగల కొద్దు భూములు ఇరుకుగా వుండి రాకపోకలకు యిబ్బందిగా వున్నదిగాన ఆ రోడ్డును వెడల్పు చేయుటకు తగిన చర్యలు తీసుకొనవలసినదిగా కర్నూలుజిల్లా ఎగ్జిక్యుటివ్ ఇంజనీరుగారిని అర్థించారు.

రాయలసీమను కాళ్ళతో కరువుబాధ నుండి రక్షించుటకు శాంతిప్రభుత్వము వారు పంగమేశ్వరమును పలువిధ ప్రణాళికలో చేర్చి ప్రాజెక్టు పనులు పంటకు ప్రారంభించవలసినదిగా విజ్ఞప్తిచేశారు.

ప్రభుత్వమువారు పశుసంరక్షణ నిమిత్తము కేటాయించిన మొత్తము మండే రాయలసీమకంటికి అనువుగా నున్న కుందూనది లోయలో పొగ్గుమునకు సమీపమున గల కొల్లమేకల అను పోట పశుపరిరక్షణ కేంద్రమును ఏర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వమును కోరారు.

ఆళ్లగడ్డతాలూకా రుద్రవరము గ్రామమునందు ప్రభుత్వము వారు ఇనుము ఉక్కు కొలుములకర్మాగారము పెట్టాలి రాయలసీమ రైతులందరికి వ్యవసాయ కొరముటలను నిరిగిగా ఇవ్వగలుగుచుండవలయునని, ఎబదివేల రూపాయలు సంపాదించి ఆలోచనలో యున్న పంచాయతీ, ఎర్రగుడిపాడు రైలుమార్గములో లోయ ప్రాముఖ్యతను పరిశీలించి కొత్తగా నిర్మించు రైలుమార్గముల జాబితాలో చేర్చవలయునని, పొగ్గుము రైల్వేస్టేషనునుండి కోవెలకుంట్లకు టపాలు వచ్చుటకు 24 గంటలాస్యమగుచున్నది గాన పోలీసు అధికారులు యీ ప్రాంతమునకు సంబంధించిన పోస్టు బస్సుద్వారా వచ్చు ఏర్పాటు చేయవలెనని, రెవిన్యూ గ్రామములో పోస్టాఫీసు ఏర్పాటు చేయవలెనని, హరివరం గ్రామమునకు కాని కాలాలనుండి త్వరలో నీటి పారుదల పనికార్యమును చేపట్టవలయునని అర్థించారు.

కర్నూలు పట్టణము ఆంధ్రరాష్ట్ర రాజధానిగా నిర్ణయించబడుటచే కర్నూలులోని జిల్లా ఆఫీసులు చాలవరకు పంగ్యాలకు తరలింపబడుటన గాన పంగ్యాల సబ్ కలెక్టరాఫీసు కోవెలకుంట్లలో యింతకు ముందు పనిచేసిన కలెక్టరాఫీసు వుండిన ఆఫీసునకు మార్చవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

జిల్లాకేంద్రమైన కర్నూలులో చేర్చుట న్యాయముకాదు అచ్చటి ప్రజల సమ్మతిని బడికి వారికి న్యాయము కలుగజేయవలయునని ప్రభుత్వమును కోరారు.

కోవెలకుంట్ల హైస్కూలు భవనమునకు కర్నూలునుండి తిరిగి పంపబడుచున్న జిల్లా కోర్టు కార్యాలయ నిమిత్తగాను వుపయోగించుకొని పట్టణ చెలువల హైస్కూలు భవనములను కటించి యీ ప్రాంతి విద్యాభివృద్ధికి తోడ్పడవలయునని కోరారు (స్వ వి)

కర్నూలులో రాజధాని

జమ్ములమడుగు పంచాయతీ హర్షం

ప్రొద్దుటూరు, జూన్ 26 విన్నతిదినం జమ్ములమడుగు పంచాయతీ బోర్డువారు శ్రీ పి ఆర్ రాఘవరావు (పంచాయతీబోర్డు ప్రసిడెంటు) గారి అధ్యక్షతను సమావేశమై ఆంధ్రరాష్ట్ర రాజధాని కర్నూలు పట్టణమును నిర్ణయించి పంపుకు ఆంధ్రరాష్ట్రపభ్యులను అభినందిస్తూ, కోస్తాజిల్లా పభ్యులు యీ పంచిర్మయమున మాపెట్టిన కార్యమునకు కృతజ్ఞతాభివందనమును తెలియజేస్తూ తీర్మానించారు (స్వ వి)

Edited, Printed & Published by
B Sambha Prasad at the Andhra
Patrika Press, No 7 Thambu
Chetty Street, Madras.

రాయలసీమ ఆర్థిక పారిశ్రామికాభివృద్ధి

ప్రజాస్వామిక పక్షాల పైఖరిపై నాగిరెడ్డిగారి విమర్శ

అనంతపురం, జూన్ 26 మద్రాసు శాసనసభ ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ తిరిమెల నాగిరెడ్డిగారు, నిన్న సాయంకాలం ఇక్కడ జిల్లా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ, కాంగ్రెసు, కృషికార ప్రజా పోరాటసమితులు, సంప్రదాయపుల పంపకంలో పెనగులాడుతూ రాయలసీమ ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్థిక పారిశ్రామిక, విద్యా, వైద్య సౌకర్యాల అభివృద్ధికి గాని ఎట్టి ఆలోచనలు ప్రణాళికలు గాని పనుకొనక, శ్రీ బాగ్ ఒడంబడికలో ప్రధానమైన షరతును నిస్సిగ్గుగా విస్మరిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. కర్నూలులో రాజధాని పెట్టుటకు తీర్మానించిన కాంగ్రెసు, కృషికార ప్రజా పోరాటసమితి పార్టీ నాయకులు శ్రీ బాగ్ ఒడంబడికను అమలుపరచి రాయలసీమను శీఘ్రగా అభివృద్ధి చేసినట్లు ప్రకటించి కొంటున్నారు కాని హైకోర్టును విశాఖపట్టణంలో ఉంచుటకు లోలోన ఒప్పందం కుదుర్చుకొని, బహిరంగముగా ప్రకటించక, శ్రీబాగ్ ఒడంబడికలోని మరియొక నిబంధనను ఉల్లంఘించారని నాగిరెడ్డిగారి న్నారు

ఈ బహిరంగసభకు ఐ పదాధికారిగారు అధ్యక్షతవహించి జనసంఘ అధ్యక్షుడు శ్రీ శ్యామప్రసాద్ ముఖర్జీ మృతికి సంతాపం ప్రకటిస్తూ తీర్మానం చేశారు

అనంతపురం కళాశాలలో సీట్లను హెచ్చించి, విద్యార్థులను చెల్చుకొనే విషయంలో, అనంతపురజిల్లా విద్యార్థులకు ప్రాధాన్యం యివ్వాలని కోరుతూ తీర్మానం చేశారు. రాజకీయ ఖైదీలందర్నీ విడుదల చేయాలని కోరుతూ మరో తీర్మానం చేశారు

పెనాల్టీలు చెల్లించని వారి చరాస్తి వేలం

ఉప్పరపల్లి గ్రామంలో అధికారుల చర్య

ప్రొద్దుటూరు, జూన్ 26: ఈ తాలూకా ఉప్పరపల్లి గ్రామంలో వ్యవసాయకూలీలు ఆక్రమంగా బంజరు భూములను పాగు చేసుకొంటున్న కారణంగా విధించిన పెనాల్టీలు, వారు చెల్లించనందున, వారి యిళ్లలోని చరాస్తి జప్తుచేసి వేలంవేశారు ఒకరు, 101-5 0 చెల్లించవలసి ఉండగా, అతనియింట్లో చెంబు వేలం వేయగా 2 రూ లున్నూ 19 14 0 చెల్లించవలసిన మరొకరి యింట్లోని చెంబు వేలం వేయగా 1 8 0, ఇంకొకని యింట్లోని లాంతరుకప్పు, చెంబు వేలం వేయగా 1-8 0 వచ్చినట్లు తెలుస్తున్నది

వ్యవసాయకూలీలు బంజరు భూములలో ఆహారధాన్యాలు పండించుకొంటున్నారని వారు నీటిపారుదల విషయంలో యే విధమైన తప్పు చేయలేదని, వారిపై విధించిన పెనాల్టీలు రద్దు చేయవలెనని, ప్రొద్దుటూరు వ్యవసాయ కూలీ సంఘాధ్యక్షుడు కడపజిల్లా ప్రజా పోరాటసమితి పార్టీ అధ్యక్షులు శ్రీ వి రామకృష్ణగారు, జిల్లా కలెక్టరుగారికి విన్నవించుకొగా జమ్ములమడుగు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుకు ఆఫీలు చేసుకోవలసిందని సలహా యిచ్చినట్లు తెలుస్తున్నది

ప్రొద్దుటూరులో కోతుల బెడద

నివారణకు పురపాలక సంఘం కృషి

ప్రొద్దుటూరు, జూన్ 26 ఈపట్టణమందు కోతుల అలజడిని నివారించే నిమిత్తం కోతులను పట్టుటకై పెద్దవాటికి రెండురూపాయలు చొప్పునను, పిల్ల కోతులకు ఒక రూపాయి చొప్పునను పురపాలకసంఘంవారు మంజూరు చేసిరి వీటిని పరిసర ఆవరణలందు విడిచి పెట్టుటకై ఖర్చులను పైనము మంజూరు చేశారు.

నిన్న మధ్యాహ్నం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ ఎదు వేశమునకు చైర్మన్ శ్రీ జాటూరు వెంకటసుబ్బయ్యగారు అధ్యక్షతవహించిరి

త్వరలో ప్రారంభించనున్న శ్రీ కొప్పరపు బాలయ్యశేట్టి ప్రసూతి గృహమునకు కావలసిన మందులు, తదితర సామానులు కొనుటకు రెండువేల రూపాయలు మంజూరు చేసిరి పట్టణములో మశూచి వ్యాధిని నిర్మూలించుటకు ప్రత్యేకముగ ఇద్దరు వేక్సినేటరును ఒక జమానును, మూడు మూసముల పాటు నియమించ కౌన్సిల్ తీర్మానించెను.

మున్సిపలు హద్దులోనున్న వ్యవసాయ భూములపై విధించు పన్నును తొలగించమని ప్రభుత్వమును కోరుతూ సుడియారం మున్సిపాలిటి పంపిన తీర్మానమును బలపరచిరి. స్వ వి.

పశ్చిమగోదావరిజిల్లా మెట్ట తాలూకాల్లో చౌకధరుకాలు

త్వరలో ప్రారంభించబడగలవని అధికారోత్పత్తి సంఘంలో కలెక్టరు ప్రకటన

ఏలూరు, జూన్ 25 పశ్చిమగోదావరిజిల్లాలోని మెట్టప్రాంతాలన్నింటిలోను, వినుక రేషనింగు అమలుపర్చిన ఏలూరు, పాలకొల్లు పట్టణాలలోనూ, చౌకబియ్యపు డిపోలు త్వరలో తెరచేందుకు ఏర్పాట్లు చేస్తున్నామనీ, అని పూర్తికాగానే డిపోలు ప్రారంభించబడతవని జిల్లాకలెక్టరు శ్రీ జి వెంకటస్వామి నాయుడుగారు నేటి మధ్యాహ్నం జరిగిన జిల్లా అధికారోత్పత్తి సంఘ సమావేశంలో తెలిపారు

ఈ డిపోలలో మనిషికి కోటాకు 4 కేజీల బియ్యం యివ్వబడతవన్నారు పభ్యులలో ఒకరైన శ్రీ భూపతిరాజు లక్ష్మీనరసరాజు (ఎం ఎల్ ఏ) గారు జిల్లా అంతటా జెల్లా ప్రాంతంలోకూడా బియ్యం, ధాన్యం ధరలు చాలా హెచ్చిపోయి బీదలు కొనుక్కోలేనిస్థితి వచ్చిందనీ, జిల్లా అంతటా చౌకడిపోలు స్థాపించకపోతే ప్రమాదపరిస్థితులు ఏర్పడవచ్చునీ అన్నారు కలెక్టరు డెల్టాప్రాంతంలో బియ్యం అమ్మకం ఏర్పాటుచేసేందుకు తమ కధికారంలేదనీ, కాకపోతే స్టేచౌకడిపోలద్వారా గోధుమల సరఫరా చేసేందుకు తమ కభ్యంతరం లేదనీ అన్నారు

ఎం రాజేశ్వరరావుగారు హరిజనులు యితర బీదలు బంజరు భూములు పాగు చేసుకొనేందుకు ఫీల్డు లేబరు కో ఆపరేటివు సొసైటీలు స్థాపించుకొని ఉద్దేశంతో డిప్యూటీ రిజిస్ట్రారుగారిని కోరగా వారు, కలెక్టరు భూమి మంజూరు చేస్తేనేగాని సొసైటీ రిజిస్టరు చేయడానికి వీలులేదని దరఖాస్తులు తిప్పివేశారన్నారు కలెక్టరు భూములకోసం దరఖాస్తుచేస్తే సొసైటీలో రిజిస్టరు కానిదే భూమి మంజూరు చేయడానికి వీలులేదని తెలిపారు ఈ రెండింటిమధ్య ఏది ముందో ఏది వెనుకో తెలియక బీదలు నలిగిపోతున్నారన్నారు సొసైటీ భూమి నిమిత్తం మంత్రిమే కాకుండను, రిజిస్ట్రారుగారు సొసైటీలను రిజిస్టరు చేయవలసిందన్నారు ఇచ్చ జరిగిన తర్వాతి దరఖాస్తుదారులు బాధాపడం చెలిస్తే సొసైటీలను రిజిస్టరు చేస్తామన్నారు

ఎరువు అప్పులవిషయం ప్రస్తావనకు వచ్చినప్పుడు, భూపతి రాజాలక్ష్మీనరసరాజుగారు, అప్పులు డెల్టా ప్రాంతాలకంటే, గరి పంటత్సరం పంటలు లేక నష్టపోయిన మెట్ట ప్రాంతాల రైతులకే ఎక్కువగా యివ్వాలన్నారు జిల్లా వ్యవసాయ శాఖాధికారి అప్పులక్రింద యిచ్చేది రసాయనిక ఎరువులనీ, అవి, నీటి పయి తగినంతి, నిశ్చితంగా ఉంటుందన్న ప్రాంతాలలోనే యివ్వడం స్కీము ఉద్దేశమనీ, నీటిసదుపాయి లేని మెరక ప్రాంతాలలో యివ్వడం వలను పడదనీ, యెరువులక్రింద యివ్వలసిన డబ్బు తిరిగి వెనక్కు తీసుకొనుట కష్టమనీ అన్నారు

ఫుడ్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివు యింజనీరుగారు, సుమారు 6 లక్షల వ్యయంతో 8000 ఎకరాల మెరక భూమిని పల్లపు పొగుక్రిందకు తీసికొని వచ్చుటకు పంక ప్రణాళిక కానూరు స్కీము పూర్తి అయిందనీ 20 వైళ్ళ పొండువుల కొలత త్రివ్వబడిందనీ, ఈ ప్రధమపంటకు నీటిసదుపాయి చేయడానికి సిద్ధంగా ఉన్నామనీ అన్నారు కాని, అంతా సిద్ధంగా ఉన్నా, ఒక్క రైతు తనభూమిలో 50 అడుగుల పొడవు కొల్వను త్రివ్వనీయక అటంకపర్చి, మొత్తం స్కీము అంతా ఆగిపోయేట్లు చేస్తున్నారనీ, రెవిన్యూవారు ఆ 50 అడుగుల మేర రైతువద్దనుండి స్వాధీనపర్చుకొని యీ పని పంటకే పాగుకు నీరు వదలడానికి సిద్ధంగా ఉన్నామనీ తెలియజేశారు కలెక్టరు ఈ విషయంలో పంటకే చర్య తీసికొంటామన్నారు

ఆహారోత్పత్తి ప్రణాళికక్రింద చెర్వుల మరమ్మతు కార్యక్రమంలో, గత మే నెలలో జారాయణపురంలోని పంతులకోనేరు, ముత్తవీడులోని పెద్దమార్కొండల మరమ్మతు పూర్తి అయిందనీ వీ వల్ల 161 ఎకరాలలో సాగుకు వనరు అభివృద్ధి చేయబడిందనీ, 161 టన బియ్యం ఉత్పత్తి కాగలదనీ తెలియపర్చబడింది ఇదిగాక, ప్రారంభించిన మరి 9 చెరువు మరమ్మతు పనులు చురుగా కొనసాగుతున్నవన్నారు పైపనులు గాక పైనరు ఇరిగేషన్ క్రింద గురజాయి గూడెంలోని కొంగలచెరువు, దాని సదుపాయాలు, రాయన పాలెంలోని ఎద్దులచెరువు, జగన్నాథపురంలోని కొత్తచెరువు, కొణిదర్లలోని కామరాజుచెరువు, పాలజానుస్కీము, మరమ్మతులు ప్రారంభించబడినవన్నారు.

జాబ్క్రింద 748 ఎకరాలను నీటి వసతి అభివృద్ధి చేయబడతవనీ, 456 టనబియ్యం ఉత్పత్తిచేయబడుతుందని ఆశించబడుతోందని తెలిపారు ఇదిగాక ఏలూరులోని మామిళ్ళచెరువు మరమ్మతు పూర్తి ప్రారంభించి పూర్తి అయిందనీ 91 టన్నుల బియ్యం ఉత్పత్తి అవుతుందనీ 3 మామాల్లో 894 ఎకరాలు ట్రాక్టర్ల వల్ల బాగు చేయబడినదని తూ చాలెలుపబడింది (స్వ వి)

పశ్చిమగోదావరిజిల్లా ప్లానింగ్ బోర్డు

జరిగిన కృషి సమీక్ష

ఏలూరు, జూన్ 25: పశ్చిమగోదావరి జిల్లాలో గత మూడు మాసాలుగా వివిధ శాఖలవారు చేసిన కృషి, నేటి మధ్యాహ్నం జిల్లాకలెక్టరు కార్యాలయంలో జరిగిన జిల్లా ప్లానింగ్ బోర్డు సమావేశంలో సమీక్ష చేయబడింది సమావేశానికి కలెక్టరు శ్రీ జి వెంకటస్వామి నాయుడుగారధ్యక్షత వహించారు

ప్రధమంలో జిలా వ్యవసాయ శాఖాధికారి హనుమంతరావుగారు, రైతులకు ఎరువులు విరివిగా ఉపయోగించడంలో సహాయపడే ప్రణాళిక పనుసరించి ఎరువులకొరకు అప్పులిచ్చే విషయం ఈ జిల్లాకు మంజూరు చేయబడ్డ 12 లక్షల రూపాయలలో 4½ లక్షల రూపాయలు అప్పుగా రైతులకు ఇవ్వబడినవన్నారు ఏలూరులో ఒక ఉద్యానవన కృషిసంఘం ఏర్పాటు చేయబడిందని, ఇండ్లదొడ్లలో కూరగాయల పెంపకాన్ని ప్రచారంచేసే కృషి ఆ సంఘం త్వరలోనే ప్రారంభించగలదనీ అన్నారు

జిల్లా కో ఆపరేటివు డిప్యూటీ రిజిస్ట్రారు పాలకొల్లులోని పండ్లఉత్పత్తి దార్ల సహకారసంఘం బాగానే పని చేస్తోందన్నారు కొవ్వూరు తాలూకాలోని పొగాకు ఉత్పత్తిదారులు పరియోజ ధరలు లభించగలందులకు కొవ్వూరు తాలూకాను, మద్రాసు కమర్షియల్ మార్కెట్టు చట్టంక్రింద నోటిఫై చేయవలసిందిగా నిఫార్సు చేశామన్నారు ఏలూరు, పాలకొల్లు పట్టణాల్లో ప్రస్తుతం నిలిచిపోయిన పాలసప్లయి సొసైటీలను పునరుద్ధరించే ప్రయత్నం చేస్తున్నామన్నారు

దెందులూరు గ్రామాభ్యుదయ శాఖాధికారి శ్రీ పి బాలకృష్ణగారు నాగులదేవునిపాడులో పాపించిన దేవచిన పశుజాతి అభివృద్ధికేంద్రానికి ఏర్పాట్లన్నీ పూర్తి అయ్యాయనీ త్వరలోనే పని ప్రారంభించ బడగలదన్నారు ఈ కేంద్రానికి కావలసిన 8 ఒంగోలుజాతి ఆబోతులను ఇదివరకే ఎన్నుకొని రిజర్వుచేసి ఉంచారని, వీటిద్వారా పరిసర గ్రామాలన్నింటిలోనూ పశుజాతి అభివృద్ధిపర్చబడుతుందనీ అన్నారు జిల్లాల వారు నేతి కుటీరపరిశ్రమను అభివృద్ధి చేసేందుకు, క్రొత్తకర్మాగారాలు నెలకొల్పవారు ముగాలను ప్రచారం పెట్టవలసిందిగా సమావేశంలో సూచన చేయబడింది

ఖరురుభూములను బీదలకు మంజూరుచేసే విషయంలో హరిజనులకు, యితర వెనుకబడ్డ జాతులను గురించి ప్రత్యేక శ్రద్ధవహిస్తామని జిల్లాకలెక్టరన్నారు

జిల్లాకు పందవర్ష ప్రణాళికక్రింద మంజూరుచేయబడ్డ 1,30,000 రూపాయలు కోయజాతివారిలో వ్యాపించిన 'యాస్' (కోయపవాయి) వ్యాధి నివారణ నిమిత్తమున్నూ, తుయివ్యాధి నివారణ నిమిత్తమున్నూ, పోలవరం ఆస్పత్రిలో ప్రత్యేకవార్డును ఏర్పాటు చేయుటకు, రాజానగరంవద్ద పొలాటి కొల్వను ఆనకట్ట కట్టేనిమిత్తమున్నూ, మాధవరంనుండి లంకపల్లివరకు రోడ్డు వేసే నిమిత్తమున్నూ నరసాపురం కుష్ఠునివారణాలయంలో మరుగుదొడ్లు నిండలైనవి కట్టే నిమిత్తమున్నూ, జారీకరుపు వ్యాపించియున్న ప్రాంతాలలో పరిశుభ్రమైన మంచినీటి వసతి కల్పించేనిమిత్తం ఫిల్టర్ పాయింట్ నూతులు ఏర్పాటుచేసేందుకూ, ఏర్పాటు చేయబడినవన్నారు ఆటుపిమ్మట కలెక్టరు పందవర్ష ప్రణాళిక ప్రాముఖ్యత విషయమై సభ్యులకు వివరించి, ఎల్లరూ ఆ ప్రణాళిక జయప్రదమయ్యేందుకు కృషి చేయవలసన్నారు (స్వ వి)

మాజీ గీతపనివారలకు భూములు

మంత్రి శ్రీ సంజీవయ్య హామీ

కాకోలు, జూన్ 24 మాజీ గీతపనివారల దుస్థితిని గమనించామనీ, వారి తరపున పనిచేస్తున్న సంఘాలకు భూములు యివ్వబడగలవనీ మంత్రి శ్రీ సంజీవయ్య మాజీ గీతపనివారల పక్షమున ప్రారంభిస్తూ అన్నారు నీరా తయారీకు అనుమతించాలనీ, కాటిచెల్లం పరిశ్రమకు మార్కెటు చూపించాలనీ, బంజరు భూములు సంఘాలకే యివ్వాలనీ, మద్యనిషేధం తొలగించి తిరిగి పాటపెట్టే పక్షంలో సంఘాలకే అప్పగించాలనీ మంత్రిగారిని కోరుతూ స్వాగతపత్రం సమర్పించారు

అనంతరం శ్రీ కూర్మయ్యగారి అధ్యక్షతన ఆంధ్రరాష్ట్ర ఫీల్డులేబర్ యూనియన్ మహాసభ జరిగినది మంత్రిగారు ప్రారంభిస్తూ యీ సంఘాల అభివృద్ధి ఎంతో అవసరమనీ, కృషినిబట్టి ప్రోత్సాహం లభిస్తుందనీ, బంజరు భూములు తిప్పక యీ సంఘాలకే యివ్వగలమనీ అన్నారు యూనియన్ అధ్యక్షులుగ శ్రీ కూర్మయ్య, కార్యదర్శిగా వెల్లుపోయిన పర్యవారాయణగార్లు ఎన్నుకోబడినారు

తరువాతి శ్రీ పోలు భీమన్న కవిగారికి సన్మానం జరిగినది శ్రీ సత్యనారాయణగారు సూతన పద్యాలను బహూకరించారు సభకు మంత్రిగారు అధ్యక్షతవహించారు. శ్రీ రామలింగరాజు వెంకట్రామరాజుగార్లు కవిగారిని ప్రశంసించారు

పత్తికొండలో గ్రామ పార్టీల కలహం

ఒకని దుర్మరణం

పత్తికొండ, జూన్ 26 ఒక పొలమునకు సంబంధించి తగాదా వచ్చి, ఆ గ్రామంలోని రెండు పార్టీలమధ్య కలహంగా పరిణమించింది ఈ కలహం 24 వ తేదీన గ్రామ సమీపంలోని ఒక చేనులో జరిగింది కలహంలో కొంతమందికి గాయాలు తగిలినవి గాయాలు తగిలిన వారిలో ఆంపతోట హుస్సేన్ పేరా అను వతనిని ఆదవాని ఆస్పత్రిలో చికిత్సకొరకు చేర్చగా, అతను ఆ సాయంకాలమే మరణించాడు

చోరగుడిలో మళ్లా అగ్నిప్రమాదం

కృష్ణాపురం, జూన్ 25 గన్నవరం తాలూకా చోరగుడి గ్రామంలో మళ్లా 24 వ తేదీన అగ్నిప్రమాదం సంభవించి పరిశెట్టి రత్తయ్యగారి గడ్డివాము తగులబడింది ఇప్పటికి యీ గ్రామంలో జూన్ నెలలో నే రెండు మూడు పర్యాయములు అగ్నిప్రమాదములు సంభవించినవి 9 వ తేదీన అగ్నిప్రమాదం జరిగిన పందరభంలో కొట్లాట గూడా సంభవించినది స్పెషల్ పోయుపోలీసులు కాపలా యేర్పాటు చేసిన తరువాతగూడా మరొక పర్యాయం అగ్నిప్రమాదం సంభవించినది 18 వ తేదీ అగ్నిప్రమాదానికి కారకులని 7 గురిని అరెస్టుచేసి వదలిపెట్టారు నాలుగు రోజుల క్రితమే ఉయ్యూరు సబ్ ఇన్‌స్పెక్టరుగారిని ఆ గ్రామంలో డ్యూటీ యేర్పాటు చేశారు ఇవాళ పామర్రు సర్కిల్ ఇన్‌స్పెక్టరుగారు వచ్చి విచారిస్తున్నారు

రొంపేరు భూముల పంపిణీ సమస్య

స్పెషల్ డిప్యూటీ కలెక్టరువద్దకు రాయబారం

చీరాల, జూన్ 26; రొంపేరు భూముల ఆక్రమణదారులు ప్రతినిధుల సంఘం తిరపున పదకు సంఘ పభ్యులు నూకలపాటి తోపయ్, జి కోటయ్యగారలు నిన్న స్పెషల్ డిప్యూటీ కలెక్టరును సందర్శించి ఈ సమస్యకు సంబంధించిన కొన్ని విషయాలు వివరించమని కోరగా స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఇలా తెలియచేశారు:

ఈ విషయమై ప్రభుత్వ ఉత్తరువుల కొరకు నిరీక్షిస్తున్నాము తగాదాల తుదిపరిష్కారాధికారము స్పెషల్ డిప్యూటీ కలెక్టరుదాకా లేక జిల్లా కలెక్టరుదా అన్న విషయం ఇంకా స్పష్టం కాలేదు తగాదాలో వున్న ఆక్రమణలకు ప్రభుత్వ రికార్డులేకాక అవసరమని తోచినట్లయితే ఇతర సాక్ష్యములు కూడా సేకరించబడగలవు ఆక్రమణదారులు కాను ఆక్రమణ చేసిన భూములకు దరఖాస్తులు దాఖలు చేసుకొనవలెను రాజకీయ బాధితులకు ఆక్రమణదారులకు గల తగాదాలు సక్రమంగా విచారించి పరిష్కరిస్తాము రిజిస్టరయిన సంఘాలకు ప్రత్యేక ప్రాముఖ్యం ఇవ్వబడదు అన్ని భూములకు మార్కెట్టు ధరలు నిర్ణయించబడును నిమ్నజాతులు కూడా భూములకు మార్కెట్టు ధరలు చెల్లించవలసి వుండును ఈ సమస్యను న్యాయంగా విచారించవలసిందిగా రాయబార వర్గం వారు స్పెషల్ డిప్యూటీ కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు (స్వ వి)

శస్త్రచికిత్సలో అలక్ష్యం వల్ల రోగిమృతి

బందరు, జూన్ 26 గొడుగుపేట వాస్తవ్యులు హరిపల్లి వీరబ్రహ్మంగారు, నిన్న పాయంకాలం శస్త్రచికిత్స అనంతరం రాత్రి మరణించారు సరియైన సదుపాయములు లేకుండానే, స్థానిక డాక్టరుగారు శస్త్రచికిత్స చేయడంవల్ల మరణించినట్లు రాబర్ట్‌సన్ పేటపోలీసువారికి ఫిర్యాదు చేశగా వారు ఐ పి సి 304 సెక్షన్ క్రింద కేసు రిజిస్టరు చేశారు

ఈ ఉదయం సర్కిల్ ఇన్‌స్పెక్టరు బదియుద్దీన్ హుసేన్ గారు శవపంచాయతీ జరిపించి, తగిన సదుపాయములు లేకుండానే డాక్టరుగారు నిన్న పాయంకాలం శస్త్రచికిత్స చేయడం వల్ల వీరబ్రహ్మంగారు మరణించినట్లు తీర్పు యిచ్చారు కేసును స్థానిక అస్పత్రికి పరీక్షనిమిత్తం పంపించారు పోలీసువారు కేసు దర్యాప్తు చేస్తున్నారు (స్వ వి)

శుభ్రమైన స్నానమునకు
కేరళ కోల్‌తార్ సోప్
(పరిశుద్ధమైన తైలములుండి తయారైనది)
బిళ్ళలు రాయి పట్టులు
కేరళ సోప్ ఇన్‌స్టిట్యూట్, కోళికోడు
మద్రాసు ఇండస్ట్రీస్ & కామర్స్ డిపార్టుమెంటు యొక్క విభాగము

ప్రత్తి నూళ్లు
5,00,000 గట్టిదనమునకు, 80 నెంబరు కండెలు సమ్మతమునకు యొక్కువ పరీక్ష వరకు.
చేయబడి మధుర మిల్లు నూళ్లు వాటి నాణ్యతవలన శ్రేష్ఠమైనవిగా రుజువుచేయబడినవి
మధుర మిల్లు కంపెనీ లిమిటెడ్.
మిల్లులు
మధుర, ట్యూటికోరిన్, అంబాసముద్రము
మేము సప్లయి చేయునవి
నేత, అల్లిక ఫ్యాక్టరీలకు అన్నిరకముల గ్రే యారన్సు.
మేము నేత నేయుము.
మా ప్రత్యేకతలు:
ఒంటి నూలు - జంట నూళ్లు - చిజ్ యారన్సు
పడుగునూలు - కోనయారన్ కార్డుయారన్
కొండుయారన్సు - వగైరా.
మేము నేయజన్సు:
మెసర్సు ఏ అండ్ ఎఫ్. హార్వే లిమిటెడ్.
'PHONE 250 (4 Lines) మధుర. 'GRAMS: "HARVEY"

క్లోరోఫిల్‌గల కోలినాస్ — 2* విధములపనిచేయును!

* సజీవక్లోరోఫిల్ శ్వాసదుర్గంధమును అవును సాధారణ విగర్గ జబ్బులను అరికట్టును, దంత క్షయమును నిరోధించును;
* చిక్కుకొనిపోవు నురుగు మీ నోటిని పరిశుభ్రపరచును; మీ బ్రష్‌కు అందనిదోట్లకు వయము చేయు క్లోరోఫిల్‌ను తీసుకొని పోవును;
బ్రష్‌మీద క్లోరోఫిల్‌గల కోలినాస్ అరంగుళముతో మీ పండ్లు తోమకొనుడు ఒక్కక్షణంలో దాని అద్భుతమగు సుగుణ పనిచేయుట మీకే తెలుస్తుంది అది మీ నోటిని శుభ్రపరచును తాజాగా ఉంచును మీ నోటిలో ప్రతి మూలకు—బ్రష్‌కు అందనిదోట్లకు కూడా—ప్రకృతియొక్క అతిపవర్ క్లోరోఫిల్‌ను తీసుకు పోవును
సజీవ క్లోరోఫిల్ మరియు చొచ్చుకొనిపోవు నురుగు ఈ రెంటియొక్క లాభమును పొందుడు: రెండు విధములుగా పనిచేయునట్టి క్లోరోఫిల్‌గల కోలినాస్ ఒక ట్యూబును కొనుడు ఒకసారి దానిని మీరు వాడితే ఇక మీరు దానిని విడువరు!
రెండు విధములుగా పొడుపు కూడా!
1 కార్డు పెట్టెపై ఎక్కువగా పనిచేయును మామూలుగా వాడితే క్లోరోఫిల్‌గల కోలినాస్ ఒక అరంగుళము అంతకు 400 రెట్లుగా వ్యక్తమై నోటిలో ప్రతి మూలకు పోవును అవును అరంగుళమే చాల ఎక్కువ; అందుచే మీ ట్యూబు ఎక్కువ కాలం వస్తుంది!
2 మరియు మీరు చెల్లించిన డబ్బుకు యిది పెద్ద ట్యూబు
'కోలినాస్' చిరునవ్వులో ఆరోగ్యం అగుపడుతుంది'
భారత దేశంలో తయారుచేయువారు: కోల్గేట్ పామ్‌వ్ & కంపెనీ లిమిటెడ్
మ్యాగ్నెట్ హౌస్ వార్లీ ఎస్టేట్ బొంబాయి
రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్ ప్రొప్రయిటర్లు కోల్గేట్ పామ్‌వ్ కంపెనీ
న్యూ యార్క్ N.Y. యు ఎస్ ఏ